

'నూతన' ఆశలతో...

- కొత్త సంవత్సరంలోకి అడుగులు... - లక్ష్యాలతో ముందుకెళ్తేనే ప్రయోజనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

2022 సంవత్సరంలో మనసు పిండేసే చేదు అనుభవాలు.. హృదయంలో దాచుకునే మధుర జ్ఞాపకాలు.. మరిచిపోలేని తీపి గుర్తులు నెమరు వేసుకుంటుండగా చిన్నముల్లు, పెద్ద ముల్లు 12 వద్దకు చేరాయి. ఒక సంవత్సరం కాలగర్భంలో కలిసిపోయింది. నూతన సంవత్సరం ప్రారంభమైంది.. ఒక్కసారిగా హ్యాపీ న్యూ ఇయర్ అనే అరుపులు అంబరాన్ని అంటాయి. అందరి చేతులు కలిశాయి. శుభాకాంక్షలు చెప్పకున్నారు. తారా జువ్వలు ఆకాశంలో తళకులీనాయి. కేక్ కటింగులు, చిన్నా పెద్దల చిందులతో, ఉరకలెత్తే ఉత్సాహంతో, యువత కేరింతలతో, క్రైస్తవులు ప్రార్థనలతో 2023కి స్వాగతం పలికారు. కొంగొత్త ఆశలతో మొదలవనున్న కొత్త ఏడాదిలో లక్ష్యాలతో ముందుకెళ్తేనే ఫలితం సాధ్యమవుతుంది.....

నూతన సంవత్సర కొత్త ఉత్సాహంతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. కోటి ఆశలతో ప్రజలు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. శనివారం రాత్రి 7 గంటల నుంచే న్యూ ఇయర్ సందడి మొదలైంది. నగరంలోని చర్చిలు దీప కాంతులు నడుమ మెరిసిపోయాయి. దైవ సన్నిధిలో క్రైస్తవులు న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అయితే కరోనా నేపథ్యంలో గతేడాది సందడి తక్కువగా ఉన్నా ఈ ఏడాది సందడి కనిపించింది. వైన్ షాపుల ఎక్కువ సంఖ్యలోనే కొనుగోలుదారులు దర్శనమిచ్చారు. ఒక్కసారి గడిచిన ఏడాదిని సమీక్షించుకున్న తర్వాత ఈ ఏడాదిలో ఆశిస్తున్న మార్పు గురించి స్పష్టత సాధించాలి. ఆలోచనలను నిర్దిష్టమైన లక్షాలుగా మార్చుకోవాలి. ఒకచోట రాసుకోవాలి. ఒక్కటే పెద్ద లక్ష్యం పెట్టుకోవడం కన్నా కొన్ని వేర్వేరు లక్ష్యాలను పెట్టుకోవడం ప్రయోజనకరం.

నోరూరించిన కేకులు : కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ



కేకులు సిద్ధం అయ్యాయి. నగరంలోని పలు కూడళ్లలో ప్రత్యేక దుకాణాలను తెరిచేందుకు వ్యాపారులు వేలాది కేకులను తయారు చేశారు. కొందరు ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్‌లు, కేక్ కొంటే కూల్‌డ్రింక్ బాటిల్ ఉచితం, ఐస్‌క్రీం ఉచితం అంటూ ఆఫర్లు పెట్టారు. నాణ్యతను బట్టి కిలో కేకును రూ.200 నుంచి విక్రయిస్తున్నారు.

నూతన లక్ష్యాలు ఉండాలిలా...

ఆర్థిక లక్ష్యాలు : నెలవారీ ఆదాయం పెంచుకోవడం, పొదుపు చేయడం, ఒక కొత్త ఆస్తిని ఏర్పాటు చేసుకోవడం అందరికీ మంచిది.

నైపుణ్య లక్ష్యాలు : ఉద్యోగులు తమ ఉద్యోగాల్లో కొత్త నైపుణ్యాలు సాధించడం, విద్యార్థులు కొత్త కోర్సులు చేయడం.

మానసిక లక్ష్యాలు : ఒక చెడు అలవాటును మార్చుకోవడం (స్మోకింగ్, మద్యం, గుట్కా, మత్తు మందులు, పేకాట వంటివి), ఒక మంచి అలవాటు చేసుకోవడం (వాకింగ్, వ్యాయామం, పుస్తక పఠనం వంటివి).

వృత్తి లక్ష్యాలు : ఇంక్రిమెంట్లు సాధించడం, ప్రమోషన్లు సాధించడం ఇలా వేర్వేలు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల జీవన శైలి మారుతుంది. వ్యక్తిగతంగా మారితే సమాజం మారుతుంది. కాబట్టి మనం పలు లక్ష్యాలు ఈ కొత్త సంవత్సరంలో పెట్టుకుందాం. దానికి తగ్గ ప్రయత్నం చేసి ఫలితాలను సాదిద్దాం...

కొన్ని పెరిగాయి..కొన్ని తగ్గాయి..

- హత్య, సైబర్ కేసుల్లో పెరుగుదల
- ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల్లో తగ్గుదల

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాలో ఈ ఏడాది నేరాల్లో కొన్నింటిలో పెరగ్గా మరికొన్ని తగ్గాయి. హత్యలు, సైబర్ నేరాల్లో పెరుగుదల నమోదైంది. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల్లో తగ్గుదల కనిపించింది. జిల్లాల విభజన తరువాత కర్నూలు జిల్లా నేర నివేదికను ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 2021లో ప్రస్తుత కర్నూలు జిల్లా పరిధిలో 38 హత్య కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఆ సంఖ్య 41కి పెరిగింది. గతేడాది 44 సైబర్ కేసులు నమోదుకాగా ఈ ఏడాది 58 కేసులు నమోదయ్యాయి. 2021లో 73 పోక్సో కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఆ సంఖ్య 57కు తగ్గింది. గతేడాది 164 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు కాగా ఈ ఏడాది 151 కేసులు నమోదయ్యాయి. 2021లో ప్రాపర్టీ నేరాల కేసులు 553 నమోదు కాగా ఈ ఏడాది 507 కేసులు నమోదయ్యాయి. 2021లో 14,847 కేసులు, 2022లో 7,202 కేసులు మొత్తం 22,049 కేసులు విచారణలో ఉండగా వాటిలో 19,652 కేసులు పరిష్కరించారు. 2,397 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

తగ్గిన రోడ్డు ప్రమాద మరణాలు : ఈ ఏడాది రోడ్డు ప్రమాద మరణాల్లో తగ్గుదల నమోదైంది. గతేడాది 342 రోడ్డు ప్రమాద మరణాలు నమోదు కాగా ఈ ఏడాది ఆ సంఖ్య 325కు తగ్గింది. గతేడాది రోడ్డు ప్రమాదాల్లో 292 మంది గాయపడగా ఈ ఏడాది 311 మంది గాయపడ్డారు.

- పోగొట్టుకున్న 2,431 సెల్‌ఫోన్లను 3 నెలల్లో రికవరీ చేసి మొబైల్ రికవరీ మేళాలో బాధితులకు అందించారు.
- నాటుసారా తయారీ గ్రామాలను 57 నుంచి 4కు తగ్గించారు.
- 4,46,644 మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. అందులో ఈ ఏడాది 388 ఫిర్యాదులు రాగా అన్నిటినీ పరిష్కరించారు.

నేరాల పెరుగుదల, తగ్గుదల ఇలా..

నేరం	2021	202
హత్యలు	38	41
సైబర్ నేరాలు	44	58
ఎస్సీ, ఎస్టీ	164	151
పోక్సో కేసులు	73	57
ప్రాపర్టీ నేరాలు	553	507

అందరూ సహకరించాలి : ఎస్పీ



నేరాల నివారణకు అందరూ సహకరించాలని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ విలేకరుల సమావేశంలో కోరారు. రాబోయే ఎన్నికల సన్నాహాలపై క్షేత్ర స్థాయి కదలికలపై పర్యవేక్షిస్తామన్నారు. గ్రామాలను సందర్శించి నేరాల నివారణకు చర్యలు తీసుకుంటామని, మొబైల్ ట్రాకింగ్ సర్వీసులు, సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి మంచి సేవలందిస్తామని తెలిపారు. సేఫ్ సిటీలో భాగంగా రాత్రి పోలీసు గస్తీని మరింత పెంచి పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రహదారి భద్రతకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ ఏడాదిలో కేసుల నమోదు ఇలా..

నేరం	మొదటి ఆరు నెలలు	తరువాతి ఆరు నెలలు	మొత్తం
దొంగతనాలు	198	110	308
హత్యలు	25	16	41
అత్యాచారాలు	18	11	29
హత్యాయత్నాలు	55	31	86
స్త్రీ హత్యలు	7	6	13
వరకట్న హత్య	6	0	6
స్త్రీ అపహరణ	38	4	42
స్త్రీ హింస	203	126	329

బదిలీలకు బ్రేక్...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉపాధ్యాయుల బదిలీలకు తాత్కాలికంగా నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతానికి చేపట్టిన ప్రక్రియను యధా స్థితిలో ఉంచాలని ఆదేశించింది. సీనియారిటీ జాబితా, ఖాళీల ప్రకటన కూడా విద్యాశాఖ ప్రకటించకుండా బ్రేక్ వేసింది. ఉపాధ్యాయుల బదిలీలపై గత కొంతకాలంగా రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బదిలీలకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల్లో అనేక అంశాలు అసంబద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కర్నూలు జిల్లాలో మొత్తం ఉపాధ్యాయుల బదిలీలకు 6759 మంది దరఖాస్తు చేసుకున్నారు. బదిలీలకు దరఖాస్తు చేసుకునేందుకు 0 సంవత్సరం నుండి తీసుకోవడంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి జిల్లాలో కేవలం వెయ్యి మంది ఉపాధ్యాయులు మాత్రమే బదిలీలకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత సాధించారు. మిగిలినటువంటివారు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్నారు. బదిలీలపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో సోమవారం హైకోర్టు ఈ కేసును విచారించి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 4వ తేదీలోగా తమ పూర్తిస్థాయి సమాచారాన్ని అందజేయాలని వాయిదా వేసింది. దీంతో ఇప్పుడు వరకు చేపట్టిన ప్రక్రియను మొత్తం విద్యాశాఖ అధికారులు నిలుపేసారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన సీనియారిటీ జాబితాలను ప్రకటించాల్సి ఉండగా బ్రేక్ పడింది.

పింఛన్ల కోత ? : 'కులం చూడం.. మతం చూడం.. ప్రాంతాలను చూడం.. అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..' అని ప్రగల్బాలు పలికిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు సన్నాహాలు చేపడుతోంది. పింఛన్ల లబ్ధిదారుల ఏరవేత ప్రక్రియను మొదలు పెట్టింది. ఉన్నఫలంగా నోటీసులు అందించి పింఛన్లను ఆపేయడంతో లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. నిబంధనల పేరుతో పింఛన్ల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. కర్నూలు జిల్లావ్యాప్తంగా 9,210 మంది పింఛనుదారులకు నోటీసులు అందజేసి ఉన్నఫలంగా పింఛన్లను ఆపేసింది. పింఛన్లను ఎందుకు ఆపుతున్నారో నోటీసులో పేర్కొంది. అందులో ఎక్కువ సంఖ్యలో 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తున్నందుకు పింఛను ఆపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఒక మీటరు ఉన్న వారికి కూడా మూడు, నాలుగు మీటర్లు ఉన్నట్లు ఆ నోటీసుల్లో చూపారు. లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇంట్లో కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరికి ఆదాయ పన్ను ఉన్న కారణంగా పింఛను ఆపినట్లు రెండో ప్రధాన కారణంగా అధిక సంఖ్యలో నోటీసుల్లో కనబరిచారు. వివాహం చేసుకొని రేషన్ కార్డు నుంచి వేరు అయ్యేందుకు ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటిలోనూ పింఛను తొలగించారు.



నకిలీ విత్తనాలు, అకాల వర్షంతో భారీ నష్టం

రైతు సమస్యల పరిష్కారానికి 5న కర్నూలులో మహా ధర్నా అఖిలపక్ష రైతు సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నకిలీ విత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ,ఎపి రైతు సంఘం రాష్ట్ర సమితి అధ్యక్షులు పి.రామచంద్రయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మల్లికార్జున, తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేశవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవనంలో అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా సమితి కార్యదర్శి జనార్దన్‌ల అధ్యక్షతన నిర్వహించారు. కె.ప్రభాకర్‌రెడ్డి, పి. రామచంద్రయ్య మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్‌లో వేసిన పత్తిపంట దిగుబడి రాక, రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాలో అత్యధికంగా పత్తిని రైతులు సాగు చేసినట్లు తెలిపారు. పత్తికి ఎక్కువ రేటు పలకడం వలన పత్తిసాగు ఎక్కువ చేశారన్నారు. సుమారుగా మూడు జిల్లాల్లో నాలుగు లక్షల ఎకరాలలో పత్తి పంటనేసాగు చేసినట్లు చెప్పారు. దీన్ని అదునుగా చూసుకున్న విత్తన కంపెనీలు బిటి కాటన్ విత్తనాలలో కల్తీవిత్తనాలను అత్యధికంగా కలిపి ప్యాక్ చేసి రైతులకు అంటగట్టినట్లు తెలిపారు. దీనివలన రైతులు పంట దిగుబడి రాక విపరీతంగా నష్టపోయారని వారు అన్నారు. ఈ సమస్యపై గత నెల రోజులుగా ఏ సంఘానికి ఆ సంఘం విడివిడిగా ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చినప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదన్నారు. ఒక్కో రైతు ఒక ఎకరాకు రూ.50 వేల నుండి రూ. 60 వేల దాకా ఖర్చు చేసి నష్టపోయినట్లు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకూ రైతులందరినీ ఒక తాటిపై తెచ్చి రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం స్పందించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, ప్రైవేట్ కంపెనీలో కాకుండా ప్రభుత్వమే ఎపి సీడ్స్ ద్వారా విత్తనాలు అందించాలని, ఆర్‌బికెల ద్వారా విత్తనాలు ఇవ్వాలని, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో ఉంచాలని, రైతుల ఆత్మహత్యలన్నీ, ప్రభుత్వ హత్యలేనని, రైతు రుణాలు మాఫీ చేయాలని, అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చేలా చట్టం చేయాలని, పార్లమెంటులో విత్తన చట్టం తీసుకురావాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జనవరి 5న కర్నూలు ధర్నా చౌక్‌లో జరిగే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి రైతులు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణ, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, టిడిపి రాష్ట్ర నాయకులు , ఇతర ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో నంద్యాల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రాజారాంరెడ్డి, కర్నూలు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, తెలుగు రైతు నాయకులు యుగంధర్, తాండ్రపాడు సర్పంచి బాలపీరా, కోటకొండసూరి, బడేసాహెబ్, రామచంద్రుడు, సుబ్బరాయుడు, బి.శివశంకర్‌రెడ్డి, పి.హనుమంతు, మల్లయ్య, రైతు నాయకుడు కృష్ణారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కార్యదర్శి పోతులశేఖర్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, బి.వెంకటేశ్వర్లు తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు



హారికను అభినందిస్తున్న సిఇఒ రమణ, కోచ్‌లు, పిఇటిలు తదితరులు

క్రీడా లోకం గర్వించదగ్గ క్రీడాకారిణి హారిక

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

అథ్లెటిక్స్ క్రీడల్లో అంచలంచలుగా ఎదిగి మంచి పేరు సాధించిన హారికను డిఎస్ఎ స్టేడియంలో అభినందించారు. పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలాలో నిర్వహించిన ఎన్ఐఎస్ రెగ్యులర్ డిప్లమోలో కోర్సులో జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించిన నేపథ్యంలో హారికకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ సిఇఒ రమణ, జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యుడు విజయ్ కుమార్, రాష్ట్ర స్కేటింగ్ సంఘం కార్యవర్గ సభ్యుడు సునీల్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధి లక్ష్మయ్య లు హాజరయ్యారు. సిఇఒ రమణ మాట్లాడుతూ ప్రథమిక దశ క్రీడాకారినిగా క్రీడ శిక్షకురాలుగా ఎదిగిన హారిక యువ క్రీడాకారులకు ఆదర్శం అన్నారు. క్రమశిక్షణతో క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటే ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని అన్నారు. జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ హారిక చిన్నతనం నుండే పలు క్రీడా పోటీల్లో రాణిస్తూ మేటి క్రీడాకారిగా ఎదిగి కోచ్‌గా ఎంపిక కావడం హర్షనీయమన్నారు. హారికను క్రీడా సంఘాల ప్రతినిధులతో కలిసి సిఇఒ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెద్దపాడు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్‌విజయ్ కుమార్, బ్రహ్మ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, ఖోఖో శిక్షకులు భూపతిరావు, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు, అథ్లెటిక్స్ శిక్షకులు పాల్గొన్నారు.



మొక్కజొన్న సాగులో మెళకువలు పాటించాలి : ఎఒ

ప్రజాశక్తి-సి బెళగల్

మొక్కజొన్న సాగులో మెళకువలు పాటించాలని ఎఒ మల్లేష్ కుమార్ రైతులకు సూచించారు. శనివారం చింతమాను పల్లి ,సి.బెళగల్ వంటి గ్రామాల్లో మొక్కజొన్న ,ఉల్లి పంటలను పరిశీలించారు. ఆధునిక పద్ధతులను అవలంబిస్తే ఆశించిన దిగుబడులు సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హిమబిందు ,వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

పింఛన్లు పునరుద్ధరించకుంటే సచివాలయాలను ముట్టడిస్తాం

కర్నూలు నగర పాలక సంస్థ ముందు బాధితులతో సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూల్ నగరంలో 3085 మంది వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళల పింఛన్లు తొలగించారని వాటిని పునరుద్ధరించకుంటే వార్డు సచివాలయాలను ముట్టడిస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు. శనివారం సిపిఎం నగర కమిటీల ఆధ్వర్యంలో కర్నూలు నగర పాలక సంస్థ ముందు బాధితులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం .రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు ,నగర నాయకులు సిహెచ్.సాయిబాబా, ఎస్ఎండి.షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కారణాలు చెప్పి కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, స్థలం ఎక్కువ ఉందని, పిల్లలు ఉద్యోగాలు చేస్తున్నారని, ఫోర్ వీలర్ ఉందని, 1000 అడుగులు అర్బన్ ప్రాంతంలో నివాస స్థలం ఉందని, 300 యూనిట్లు కరెంటు బిల్లు పైబడి ఉందని, ప్రభుత్వ పెన్షన్ ఉద్యోగులు ఇన్కమ్ టాక్స్ జిఎస్టి, షాపులు, కాంట్రాక్టులు చేస్తున్నారని ఇలా అనేక కారణాలు చెప్పి బాధితులకు నోటీసులు ఇచ్చారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఆందోళన చెంది ఏమి చేయాలో, ఎలా బ్రతకాలో, చావే మాకు శరణ్యం అని బాధితులు తెలిపారని చెప్పారు. ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలు, ఎంపీలు వేలకు వేల జీతాలు తీసుకొని పదవి పోయిన తర్వాత నెలకు రూ.50 వేల పెన్షన్లు తీసుకుంటూ, ఇంద్ర భవనాలు నిర్మించుకొని నివసిస్తున్న వారి పెన్షన్లు రద్దు చేయకుండా పొట్టకూటికోసం, మెడికల్ బిల్లుల కోసం, వైద్య ఖర్చుల కోసం నెలకు రూ.2500 పింఛన్లు తీసుకుంటున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. రద్దు చేసిన పింఛన్లను పునరుద్ధరించాలని, అమృత కులాయిలకు ఇచ్చిన నోటీసులను వాపస్ తీసుకుని, డిపాజిట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వార్డు సచివాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓల్డ్ సిటీ నాయకులు విజయ్, అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, కుమార్, న్యూ సిటీ నాయకులు కె.సుధాకరప్ప, ఆర్. నరసింహులు జి.ఏసు, కెఎస్.పద్మ, వి.శంకర్, సి.శేషాద్రి, గోవిందు, హుశేన్‌వలి, బాస్కర్, రోశయ్య, హాజరయ్యారు.



డిప్యూటి కమిషనర్ కమిషనర్ అనురాధకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మేయర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రముఖులకు వైసిపి జిల్లా అధ్యక్షులు, కర్నూలు నగర మేయర్ బివై. రామయ్య శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన సంవత్సరపు అనుభవాలు జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగుదామని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కరోనా వైరస్ మళ్ళీ ముంచుకొస్తునందున అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో కర్నూలు నగరంతో పాటు జిల్లాలోని అన్ని పల్లె, పట్టణాలు అభివృద్ధి కావాలని, రైతులు, కార్మికులు తదితర అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యలతో జీవించాలని, అభివద్ధి బాటలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తనను శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, అభిమానులు, అధికారులు బొకేలు, దండలను తీసుకోరావద్దని పుస్తకాలు, మొక్కలు తెచ్చి ప్రజలకు జ్ఞానాన్ని, ఆక్సిజన్‌ను ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.



మాట్లాడుతున్న వీరశేఖర్

ఉపాధి కూలీలకు పనులు కల్పించండి

ప్రజాశక్తి-పత్తికొండ

వలసలు నివా రించి ఉపాధి కూలీలకు పనులు కల్పిం చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరశేఖర్ ప్రభుత్వానికి సూచించారు. పత్తికొండ ఈశ్వర్ రెడ్డి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దస్తగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి పాల్గొన్నారు. వీరశేఖర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కల్పించాలని, ప్రతి కూలీకి దగ్గ వేతనం కూడా రూ.275 రోజుకూలి ఇవ్వాలని , 2021 పెండింగ్‌లో ఉన్న బిల్లును చెల్లించాలన్నారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు అడ్వకేట్ కాశీ విశ్వనాథ్, గోపాలు పార్టీ కమిటీ సభ్యులు గంగన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గిత్తరీ రమేష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా పి.నరసన్న అధ్యక్షులుగా బుజులు, ఉపాధ్యక్షులుగా శికామణి, ఈరన్న, సహాయ కార్యదర్శిలుగా లక్ష్మన్న , కమిటీ సభ్యులుగా 21 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అమరవీరుల స్ఫూర్తితో విద్యా , ఉపాధికి ఉద్యమం: ఎస్ఎఫ్ఐ



ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అమరవీరుల స్ఫూర్తితో విద్య, ఉపాధికై ఉద్యమిద్దామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లాఅన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో జండావిష్కరణ ఎస్ఎఫ్ఐ గ్రామ కార్యదర్శి శివ అధ్యక్షతన జరిగింది. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అంజి , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 53 సంవత్సరాల ప్రస్థానంలో విద్య ,ఉపాధి అవకాశాల కోసం, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం, అనేక పోరాటాలు ఉద్యమాలకు నాయకత్వం వహించిందన్నారు. నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. విద్య , ఉపాధి కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మధు ,చాంద్ భాషా, జగదీష్, మధుబాబు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్, గ్రామ కార్యదర్శి కిషన్ ,డివైఎఫ్ఐ నాయకులు రాము, శ్రీను, శ్రీకాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

విద్యార్థినిలను విద్యకు దూరం చేసే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు అప్ప , మాజీ నాయకురాలు లక్ష్మీలు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ 53 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కర్నూల్ జిల్లా , కల్లూరు మండలం , వీకర్ సెక్షన్ కాలనీలో మండల పరిషత్ హై స్కూల్ లో స్వాతంత్రం , ప్రజాస్వామ్యం, సోషలిజం అనే జెండా జిల్లా గర్ల్స్ కన్వీనర్ అప్ప మాజీ కన్వీనర్ లక్ష్మీలు ఎగరవేశారు. సాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగప్ప మాట్లాడారు. నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థినిలు తీవ్రంగా నష్టపోతారని తక్షణమే ఈ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. విద్యార్థినులకు రక్షణ కల్పించాలన్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు అమర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేస్తున్న అప్ప



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వార్డు, గ్రామ వాలంటీర్లు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. శనివారం స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. వాలంటీర్లు కన్వీనర్లు సమిష్టిగా ఉంటూ ప్రభుత్వం ఇచ్చే పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. జగన్‌మోహన్ రెడ్డి పథకాలను ప్రజలకు అందిస్తుంటే చూసి ఓర్వలేక చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. కన్వీనర్లు, వాలంటీర్లు ప్రజలతో మమేకమై తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, వైసిపి పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ శాంత, డైరెక్టర్లు మంజుల, రేణుక, ఎంపిపి దానమ్మ, గురునాథ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ నరసింహులు, గౌస్, కామాక్షి తిమ్మప్ప, శేషిరెడ్డి పాల్గొన్నారు.

భూహక్కు పత్రాలతో రైతుల్లో ఆనందం

- వైసిపి నాయకులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



పట్టాలు పంపిణీ చేస్తున్న సీతారామిరెడ్డి

శాశ్వత భూ హక్కు పత్రాలతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోందని వైసిపి నాయకులు, ఎమ్మిగనూరు ఆర్‌టిసి డిపో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డి తెలిపారు. శనివారం మంత్రాలయంలోని దుర్గారమణ కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు శాశ్వత భూ హక్కు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి డ్రోన్ల సహాయంతో సర్వే చేపట్టారని తెలిపారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో సర్వే పూర్తయిందని, భూ హక్కు పత్రాలు అందజేస్తామని చెప్పారు. మండలంలోని మూడు గ్రామాల నుంచి 604 మందికి, కౌతాళం మండలంలోని 6 గ్రామాల నుంచి 1223 మందికి, పెద్దకడబూరు మండలంలోని 6 గ్రామాల నుంచి 2126 మందికి, కోసిగి మండలంలోని 4 గ్రామాల నుంచి 765 మంది రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. మొత్తం 4,718 మంది రైతులకు నియోజకవర్గ నుంచి అందించామని ఆయన తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా సర్వే జరుగుతోందని పూర్తి కాగానే భూ హక్కు పత్రాలు అందజేస్తామని చెప్పారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి భీమయ్య, నాయకులు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై నిరంతర పోరాటం

- టిడిపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్

ప్రజాశక్తి - కౌతాళం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని టిడిపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి రైతుల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, రైతులకు అప్పులు మిగులుతున్నాయని తెలిపారు. ఈ ఏడాదిలో అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మంత్రాలయం నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులపై ప్రభుత్వం చూపుతున్న కపట ప్రేమను ప్రజల్లో తీసుకెళ్తామన్నారు.



ప్రభుత్వ భవనం కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

- టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్

ప్రజాశక్తి - నందవరం

ముగతి గ్రామంలో పాత వ్యవసాయ సహకార సంఘం సొసైటీ భవనాన్ని కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ కోరారు. రాజకీయ అండదండలతో ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి కూల్చి వేసి ఆక్రమించుకోవాలకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని తెలిపారు. శనివారం కూల్చిన భవనాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాత్రికి రాత్రి భవనాన్ని కూల్చాల్సిన అవసరం ఏమొచ్చిందని, గతంలో బీవీ.మోహన్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు స్థలానికి డబ్బులు ఇప్పించామని తెలిపారు. సర్వే నెంబర్ 245లో 25 సెంట్లలో సహకార భవనం నిర్మించినట్లు చెప్పారు. కొద్దికాలంగా సేవలు లేకున్నా, ఈనెల 28న సాయంత్రం వరకు గ్రామ సచివాలయం సేవలు కూడా ఈ భవనంలోనే నిర్వహించారని తెలిపారు. ఇంతలోనే సొసైటీ కార్యాలయంలో భవనాన్ని నేలమట్టం చేయడం బాధాకరమన్నారు. సొసైటీకి స్థలం ఇచ్చామని సొసైటీ భవనాన్ని కూల్చేందుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఈరన్న గౌడ్

అన్యాక్రాంతం కానివ్వం

- మాజీ ఛైర్మన్ శివారెడ్డి

భవనాన్ని కూల్చిన ఆ స్థలాన్ని మాత్రం అన్యాక్రాంతం కానివ్వబోమని సొసైటీ సంఘం అధ్యక్షులు భర్త, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ శివారెడ్డి గౌడ్ తెలిపారు. టిడిపి నాయకులు కూల్చిన భవనాన్ని పరిశీలిస్తుండగా ఆయన కూడా వచ్చి పరిశీలించారు. పది రోజుల్లో కూల్చిన స్థలాన్ని సర్వే చేయించి, చుట్టూ కంచె వేసి ఎమ్మెల్యే సహకారంతో ఇదే స్థలంలో రైతులకు ఉపయోగపడే ఎసి గోడౌన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ఇచ్చిన భూమి ప్రభుత్వానికే చెందుతుందని తెలిపారు. టిడిపి నాయకులు యువ భార్గవ్, మాజీ సర్పంచి బాలరాజు, బోయ ఈరయ్య, పెద్ద సోమన్న, గుగ్గరి నరసింహులు, తాయన్న, దస్తగిరి, వెంకటేష్ గౌడ్, నాగరాజు, కడుబూరి తులసి, నడిపి నరసన్న, శాంతి రాజు, సల్మాన్ రాజు, నరేష్, దేవదాస్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆదోని

యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శనివారం కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలే అజెండాగా ఉద్యమించడంలో యుటిఎఫ్ ముందు వరుసలో నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య బోధిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఆదోని పట్టణ అధ్యక్షులు సునీల్ రాజ్ కుమార్, ఆదోని రూరల్ ప్రధాన కార్యదర్శి రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ, రామాంజనేయులు, నాయకులు కృష్ణమూర్తి, జంబులింగయ్య, ఎల్‌కె.బసప్ప, పెద్దయ్య, కృష్ణుడు, మల్లయ్య, వెంకటరమణ, నరసయ్య గౌడ్, నాగేంద్ర, మల్లికార్జున, గంగాధర్, లింగన్న, తేజ, మల్లికార్జున, మోదిన్ బాషా, జగన్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆదోని

రక్తపు గాయాలతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్న సంఘటన మండలంలోని ఇస్వీ ఆర్ఎస్, కుప్పగల్ ఆర్ఎస్ మధ్య రైల్వే ట్రాక్ గేట్ వద్ద శనివారం చోటు చేసుకుంది. రెండు రైల్వే ట్రాక్‌ల మధ్య కిలో మీటరు 507/10, 507/9 మధ్య రక్తపు గాయాలతో చనిపోయి ఉన్నాడని స్థానికులు తెలిపారు. రెండు చేతులపై చిన్నపు రెడ్డి, ఈరమ్మ, కుడి చేతిపై ఆంజనేయస్వామి అని పచ్చ బొట్టు తెలుగులో ఉందని, వయస్సు సుమారు 40 ఏళ్ల ఉంటుందని తెలిపారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

- సర్పంచి సుశీలమ్మ



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో సర్పంచి, పాఠశాల సిబ్బంది

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రతి విద్యార్థీ చదువులో రాణించాలంటే వారిలో వారికి పోటీతత్వం పెరిగితే మంచి మార్కులతో రాణిస్తారని సర్పంచి సుశీలమ్మ, ఆమె కుమారుడు సురేష్ తెలిపారు. శనివారం మండలంలోని బంటనహాల్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులు విజయరాజు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను సర్పంచి సుశీలమ్మ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముందుగా ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు ట్యాబ్‌లు పనిచేసే విధానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామీణ విద్యార్థులు చదువుపై ప్రాధాన్యత పెంచితే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యా కమిటీ ఛైర్మన్ మల్లికార్జున, గ్రామ పెద్దలు పరమేష్, గోపాల్ పాల్గొన్నారు.

ప్రజలపై భారాలు మోపడం తగదు

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న

ప్రజాశక్తి - హోళగుంద

ప్రజలపై భారాలు మోపడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.ఈరన్న తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు మోపుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. ప్రస్తుతం రోడ్లు, తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ధరలను నియంత్రణలో ఉంచాలని కోరారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, సభ్యులు రామాంజనేయులు, మల్లయ్య పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఆర్‌డిటి ఆధ్వర్యంలో శనివారం పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచి మొగతాల్ అరుణ్ కుమార్ హాజరయి మాట్లాడారు. ఆర్‌డిటి సంస్థ అధినేత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తనయుడు మనోజ్ ఫెర్రర్ ఈ సంస్థను తన తండ్రి అడుగు జాడల్లో నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెర్నేకల్ ఆర్‌డిటి సభ్యులు నరసప్ప, మాదన్న, నాగన్న, సంపత్, ఆనందమ్మ, మునెమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఉప సర్పంచి మృతి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని నేలతలమర్రి గ్రామానికి చెందిన ఉప సర్పంచి ఒంటెల హరిజన చంద్రన్న (40) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తుల వివరాల మేరకు... మృతుడు నేలతలమర్రి నుంచి వ్యక్తిగత పనుల నిమిత్తం దేవనకొండకు మోటార్ బైక్‌పై బయల్దేరారు. ఎర్ర చెరువు దగ్గర కుక్కలు మోటార్ బైక్‌కు అడ్డు రావడంతో అదుపుతప్పి కింద పడ్డారు. ఆయన తలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పెద్ద దికుక రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం అలుముకుంది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎంపిటిసి, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- ఎస్ఐ మల్లికార్జున

ప్రజాశక్తి - చిప్పగిరి

నూతన సంవత్సర వేడుకల పేరుతో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మల్లికార్జున హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఏ గ్రామంలో అయినా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఆకతాయి చేష్టలు, మద్యం సేవించి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు వెంట డేగ కన్నులతో నిఘా ఉంచామన్నారు. అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలపై పోరాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైనా

- ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఆలూరు

విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగు చుక్క ఎస్ఎఫ్ఐ అని జిల్లా ఉపాధ్యక్షులు మైనా తెలిపారు. శనివారం ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలూరు పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ వద్ద ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైనా, మండల కార్యదర్శి పోతురాజు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ 1970వ సంవత్సరంలో అధ్యయనం, పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి నుంచి విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ అనేక విజయాలు సాధించిందని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి రెండోసారి అధికారంలోకి రాగానే దేశంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. విద్యను ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేసే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే వరకు ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు షఫీ, జిల్లా మాజీ సహాయ కార్యదర్శి గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గిరి మూర్తి, విరుపాక్షి, అశోక్, రక్షణ, శ్రీరాములు, ప్రేమ్ పాల్గొన్నారు.



జెండాను ఎగుర వేస్తున్న నాయకులు

అక్షరాల చురకలు

(బాలగేయం)

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

బ్రతుకుల్లో మార్పు లేక
వత్సరాలెన్ని వచ్చినా
లాభమేమి మానవా?
వృథా కదా! ఎరుగవా?

పేదోళ్ల జీవితాల్లో
కన్నీటి వ్యధలు కానవా?
ప్రగతి బాటలు నిర్మించి
వారి క్షేమం కోరవా?


పదిమంది చల్లగుంటే
అది కాదా!! సంబరం
సరికొత్త వేడుకల్లో
ఉంటామోయి అందరం

పొరుగు వాని ఎదుగుదల
చూడలేని గుణములేల?
మానవత్వం పూయని
వట్టి బండ బ్రతుకులేల?

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

- జడ్‌పిటిసి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. శనివారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగనన్న పాలనలో నవరత్నాల పేరుతో నిరుపేదలకు అందుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబం సంతోషంగా ఉందన్నారు. రాబోవు 2024వ సంవత్సరంలో కూడా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. అనంతరం ఆలూరు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆదోనికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

- జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మరోసారి మోసం చేశారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లప్ప ధ్వజమెత్తారు. శనివారం ఆదోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై మొదటి వారంలో ఆదోనికొచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి డిగ్రీ కళాశాల ఏర్పాటు, రోడ్ల వెడల్పు కోసం నిధులు మంజూరు చేస్తామని బహిరంగ సభలో ప్రకటించి ఆరు నెలలు గడిచినా కార్యరూపం దాల్చలేదని మండిపడ్డారు. ఉత్తుత్తి హామీలతో కాలం వెలదీస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగుతూ రోజురోజుకు దిగజారుతున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను దత్తపుత్రుడు, మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడంటూ వ్యక్తిగత విమర్శలు చేయడం పట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. వ్యక్తిగత దూషణలకు దిగరాదని, విధానపరమైన ఆరోపణలు చేయాలని మేధావులు సూచిస్తున్నా అలాంటివేమీ తనకు పట్టవన్న విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. అధికారంలో ఉన్న వారిని విమర్శించే బాధ్యత ప్రతిపక్షాలకు ఉందన్న విషయం గ్రహించాలని తెలిపారు. విమర్శలు తట్టుకోలేక దాడులకు దిగడం ముఖ్యమంత్రి నైజమని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించి ఉత్తుత్తి ముఖ్యమంత్రి కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. నాయకులు రేణువర్మ, ప్రకాష్, వెంకటేష్, అయ్యప్ప, శ్యామ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లప్ప

పెరటి కోళ్లను సద్వినియోగం చేసుకోండి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - దేవనకొండ

మహిళా గ్రూపులకు పోషకాహార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పెరటి కోళ్లను సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిటిసి కిట్టు, వైఎస్ఆర్ కాంతి పథం ఎపిఎం రమేష్ తెలిపారు. దేవనకొండలో శనివారం వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయం ఆవరణలో మండలంలో 100 యూనిట్ల పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఒక్కో యూనిట్ ధర రూ.3,150 అని, ప్రభుత్వం పౌష్టికాహారం నిమిత్తం ఎస్–ఎస్‌జి సభ్యులు, గర్భిణులు, బాలింతల కోసం పంపిణీ చేసిందని తెలిపారు. విఒఎలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.



కోళ్లను పంపిణీ చేస్తున్న జడ్‌పిటిసి కిట్టు

పేద విద్యార్థులకు డిజిటల్ విద్య

- వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

పేద విద్యార్థులకు ప్రభుత్వం డిజిటల్ విద్యను అందించడం ఒక వరమని వైసిపి నాయకులు సోమిరెడ్డి, పాండురంగా రెడ్డి తెలిపారు. శనివారం రౌడూర్ గ్రామంలో హై స్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన వారు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందన్నారు. విద్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వాల్లో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. గంగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రౌడూర్ గ్రామంలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

వైసిపిపై పెరుగుతున్న వ్యతిరేకత

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, టిడిపి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వగరూరు గ్రామంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లా రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచి రామి రెడ్డి, అబ్దుల్ అధ్యక్షతన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని, అందుకే ప్రజలు ఇప్పుడు టిడిపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారుని తెలిపారు. వైసిపి వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించారు. తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, ఖాదర్ బాషా, దస్తగిరి, రియాజ్, నిజాముద్దీన్, నరసన్న, తిమ్మాపురం కేశన్న, నీలకంఠప్ప, మహాదేవప్ప, వీరారెడ్డి, మూకప్ప, చాకలి మారెప్ప, గుజ్జుల నర్సప్ప, ఏసు, దాసప్ప, ఇస్మాయిల్, ఖాజా, చాకలి దస్తగిరి, జానయ్య, గోపాల్, ఈరన్న, రామాంజనేయులు, చాకలి అయ్యప్ప, చాకలి దుబ్బన్న, వీరేష్, ఐటిడిపి బృందం చిదానంద, లింగప్ప పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి



ఆదోని వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలదారులు

మనోభావాలు కించపరచరాదు

- అయ్యప్పమాలదారులు

ప్రజాశక్తి - ఆదోని

అయ్యప్ప మాల ధరించి దీక్ష చేస్తున్న వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని అయ్యప్ప మాల దారులు డిమాండ్ చేశారు. శనివారం ఆదోనిలో అయ్యప్ప మాలదారులు ఎస్‌కెడి కాలనీ అయ్యప్ప స్వామి గుడి నుంచి టూ టౌన్ మీదుగా భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం భీమాస్ కూడలిలో రాస్తారోకో నిర్వహించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని నినాదాలు చేశారు. రాస్తారోకో అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గురుస్వామి, ప్రసాద్, మల్లికార్జున, కల్యాణ్, జయరాం, సూర్య, రామకృష్ణ ఉన్నారు.

జాతీయ స్థాయికి క్రీడాకారులు

- క్రీడాకారులను అభినందించిన పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం



క్రీడాకారులను అభినందిస్తున్న పీఠాధిపతులు

జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని జ్ఞాన ప్రవజ్ఞను శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు అభినందించారు. శనివారం శ్రీమఠం నిర్వహణలో ఉన్న శ్రీపరిమళ విద్యానికేతన్ నుంచి అండర్–14 విభాగంలో డిసెంబర్ 30న ప్రొద్దుటూరు ఎస్‌జిఎఫ్‌లో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పిఇటి వెంకటేష్‌ను, విద్యార్థిని జ్ఞాన ప్రవజ్ఞను అభినందించి ఆశీర్వదించారు. పాఠశాల కరస్పాండెంట్ సురేష్, ఎఒ ఈరన్న, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు, పిఆర్ఒ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

ఉత్తమ సేవ అవార్డు అందుకున్న సిఐ

ప్రజాశక్తి - ఆదోని



కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సిఐ

2022వ సంవత్సరంలో పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఆదోని వన్ టౌన్ సిఐ విక్రమ్ సింహ ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. శనివారం కర్నూలు నగరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కోటేశ్వరరావు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చోరీ కేసులను ఛేదించడం, రికవరీ చేయడంలో ఆయన ప్రతిభ చూపినందుకు పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. అదే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న క్రైమ్ ప్రాపర్టీ రికవరీలో ప్రతిభ చూపిన ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ హాజీ బాషాకు ఎస్పీ రివార్డ్ అందజేశారు.

భూదేవి కాంప్లెక్ టోకెన్ల కేంద్రంలో స్వల్ప తొక్కిసలాట

ప్రజాశక్తి- తిరుమల

వైకుంఠ ఏకాదశి ఎస్ఎస్‌డి దర్శన టికెట్ల క్యూలైన్‌లో శనివారం స్వల్ప తొక్కిసలాట చోటుచేసుకుంది. తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్ల మంజూరు కేంద్రంలో టికెట్లు మంజూరు చేస్తున్నారు. టిటిడి విజిలెన్స్ సిబ్బంది గేట్లను వేసి ఉండగా వాటిని భక్తులు తోసుకుని ముందుకు వెళ్లడంతో తొక్కిసలాట జరిగిందని భక్తులు తెలిపారు. దీనిపై టిటిడి అధికారులు వివరణ ఇచ్చారు. ఆదివారం నుండి ఐదు లక్షల టికెట్లు 11 రోజులకు ఇవ్వనున్నాని తెలిపారు. ఈ టికెట్ల కోసం భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారని తెలిపారు.

ఈ క్రమంలో స్వల్పతోపులాట జరిగిందన్నారు. సోమవారం ఏకాదశినాడు విశిష్టత ఉండడంతో గోవింద మాలలు వేసుకుని సుదూర ప్రాంతాల నుండి కాలినడకన వస్తున్నారని తెలిపారు. భక్తులకు టిటిడి అధికారులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సమస్యల పరిష్కారానికి 5న కర్నూలులో మహా ధర్నా
- అఖిలపక్ష రైతు సంఘాల నేతలు


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నకిలీ విత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలులోని కార్మిక కర్షక భవనంలో అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, ఎపి రైతు సంఘం రాష్ట్ర సమితి అధ్యక్షులు పి.రామచంద్రయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మల్లికార్జున, తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేశవరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత ఏడాది ఖరీఫ్‌లో వేసిన పత్తిపంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నాలుగు లక్షల ఎకరాలలో పత్తి పంటను సాగు చేసినట్లు చెప్పారు. దీన్ని అదునుగా చూసుకున్న విత్తన కంపెనీలు బిటి కాటన్ విత్తనాలలో కల్తీ విత్తనాలను కలిపి రైతులకు అంటగట్టినట్లు తెలిపారు. దీని వలన రైతులు పంట దిగుబడిరాక విపరీతంగా నష్టపోయారన్నారు. ఒక్కో రైతు ఒక ఎకరాకు రూ.50 వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చు చేసి నష్టపోయినట్లు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకూ రాజకీయాలకతీతంగా పోరాడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, ప్రయివేటు కంపెనీలతో కాకుండా ప్రభుత్వమే ఎపి సీడ్స్ ద్వారా విత్తనాలు అందించాలని, ఆర్‌బికెల ద్వారా విత్తనాలు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో ఉంచాలని కోరారు. రైతు రుణాలు మాఫీ చేయాలని, అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చేలా చట్టం చేయాలని, పార్లమెంటులో విత్తన చట్టం తీసుకురావాలని తదితర డిమాండ్ల సాధన కోసం జనవరి 5న కర్నూలు ధర్నా చౌక్‌లో జరిగే మహా ధర్నాకు పెద్ద ఎత్తున రైతులు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, టిడిపి రాష్ట్ర నాయకులు, ఇతర ప్రజా సంఘాలు, రైతు సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా సమితి కార్యదర్శి జనార్దన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న రంగారెడ్డి

పుస్తకాలతోనే జ్ఞానం : డిఇఒ రంగారెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఈ ఎలక్ట్రానిక్ యుగంలో పుస్తకాలను చదవడం ద్వారానే జ్ఞానం సంపాదించగలమని కర్నూలు డిఇఒ వి. రంగారెడ్డి తెలిపారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. మనిషికి కావాల్సిన జ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలు, పుస్తకాల షాపులేనని తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధ మేధావులు, సామాజికవేత్తల జీవితచరిత్రలు అందుబాటులో ఉంచడం మంచి పరిణామమని కొనియాడారు. వందేళ్ల క్రితం రాసిన పుస్తకాలకు నేటికి ప్రాముఖ్యత ఉందని అన్నారు. వీటిని విద్యావంతులు ఉపయోగించుకోవాలని సూచించారు. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జె.రఘుబాబు మాట్లాడుతూ.. నేటికీ పుస్తకాలకు ఆదరణ తగ్గలేదని, ఇందుకు హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో యువతను చూస్తే తెలుస్తుందని, ఇది మంచి పరిణామమని అన్నారు. ప్రజాశక్తి కర్నూలు మేనేజర్ నరసింహ మాట్లాడుతూ.. పుస్తకాలు చదివే వారే భవిష్యత్తు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. బుక్ హౌస్ ఇంచార్జి జి.మధు మాట్లాడుతూ.. జనవరి13 వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, పుస్తక ప్రియులు ఉపయోగించుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజి బాబు, ఎల్లాగువేరా పాల్గొన్నారు.

కందుకూరు ఘటనపై జగన్ దుష్ప్రచారం

- మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కందుకూరు దుర్ఘటనపై సిఎం వైఎస్ జగన్ దుష్ప్రచారం చేస్తూ వికృతానందం పొందుతున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్ట్‌టైం పాదయాత్ర చేసిన జగన్‌కు చంద్రబాబు సభలకు వస్తున్న జనప్రభంజనం ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు.

టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ పైకి చెప్పుకోలేనంత తీవ్రమైన నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని నర్సీపట్నం సభలో ప్రసంగాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. ప్రతిపక్ష నేత సభలకు ప్రభుత్వం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తే కందుకూరు ఘటన జరిగేదే కాదని విమర్శించారు. సభ వద్దకు వందమంది పోలీసుల్నే పంపారని, దుర్ఘటన జరిగాక మరో 200 మందిని పంపినట్టు ఉత్తుత్తిగా రికార్డుల్లో నమోదు చేశారని పేర్కొన్నారు. తన పాదయాత్రలో సంభవించిన మరణాలన్నీ జగన్ చేసిన హత్యలేనా అని ప్రశ్నించారు. కచ్చులూరు బోటు ప్రమాద మరణాలు, జంగారెడ్డి గూడెం కల్తీమద్యం మరణాలన్నీ వైసిపి ప్రభుత్వ హత్యలు కావా అని నిలదీశారు. దళిత ఎంపి చనిపోతే ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి కూడా వెళ్లలేదని అన్నారు.

'ఆ' నిధులు జమ చేయండి

- రాష్ట్రానికి కేంద్రం లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్ర పథకాలకోసం ఖర్చు చేయాల్సిన నిధులను తక్షణం సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఎ) బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని కోరింది. ఈ మేరకు పిఎఫ్ఎంఎస్‌నుండి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది. కేంద్ర పథకాల కోసం వినియోగించాల్సిన 3,873 కోట్ల రూపాయలు ఇంకా రాష్ట్ర ఖజానాలోనే ఉన్నాయని ఈ లేఖలో పేర్కొన్నారు. వాటిని ఎస్ఎన్ఎలో జమచేయడం ద్వారా పథకాల అమలును కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు,. ప్రతి యేటా రాష్ట్రంలో అమలు చేసే పలు కేంద్ర పథకాలకు కేంద్రం కొంత నిధులు ఇస్తుంది. దీనికి రాష్ట్రం కూడా తన వాటా నిధులను జత చేయాల్సి ఉంటుంది.

మొత్తం పథకాలకు వ్యయం చేయాల్సిన 3,973 కోట్లలో కేంద్రం నుంచి 1,860 కోట్లు రాగా, రాష్ట్రం తన వాటాగా 2,113 కోట్లు జత చేయాల్సి ఉంది. ఈ మొత్తాన్ని 21 రోజుల్లోగా ఎస్ఎన్ఏ ఖాతాకు జమ చేయాలని మార్గ దర్శకాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు ఆర్థిక శాఖ ఈ మార్గదర్శకాలను పట్టించుకోలేదు.

దీంతో ఏయే పథకాలకోసం ఎంత మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎన్ఏలో జమచేయాలో పేర్కొంటూ కేంద్రం లేఖ రాసింది.

ముఖ్యమైన పథకాల నిధుల వివరాలు (రూ.కోట్లలో)

పథకం	కేంద్ర వాటా	రాష్ట్ర వాటా	మొత్తం
పట్టణ పిఎంఎ	893	893	1786
సమగ్ర శిక్ష	304	578	882
పట్టణ పునరుద్ధీకరణ	198	213	411
స్వచ్ఛభారత్ మిషన్	117	154	271
హెల్త్ మిషన్	118	79	197
పట్టణాల పెట్టుబడులు	32	21	53
గ్రామీణ సడక్‌యోజన	96	64	160
పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్	35	45	80

జాతీయ బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకుల ఉద్యోగులకూ వేతనాలు

- ఎపిఎస్ఎఫ్ఎల్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకుల ఉద్యోగుల వేతనాలు కూడా త్వరలో అందనున్నాయని ఎపిఎస్ఎఫ్ఎల్ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచిన విధంగానే సహకార వ్యవస్థలో పనిచేసే ఉద్యోగుల వయోపరిమితిని పెంచాలని కోరగా, సిఎం అంగీకరించారని తెలిపారు. విజయవాడ బందరు రోడ్డులోని కృష్ణా జిల్లా డిసిసిబి బ్యాంక్‌లో శనివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎపిసిబిఇఎ) 2023 నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గౌతంరెడ్డి మాట్లాడారు. డిసిసిబి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 23.47 శాతం పిట్‌మెంట్‌తోపాటు తెలంగాణ డిసిసిబి ఉద్యోగుల కంటే ఎంతో మెరుగైన వేతన సవరణ సాధించామన్నారు. దశాబ్దంగా పెండింగ్‌లో ఉన్న పిఎసిఎస్ సర్వీస్ నుంచి 25 శాతం కోటా ద్వారా బ్యాంకు సర్వీసులోకి నియమించబడ్డ ఉద్యోగులకు వెయిటేజీ ఇంక్రిమెంట్ల సమస్యను పరిష్కరించగలిగామన్నారు. 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన సబ్‌స్టాఫ్‌కు స్పెషల్ అలవెన్స్ మంజూరు చేయించడంలో యూనియన్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, గుంటూరు డిసిసిబి అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, రాతంశెట్టి సీతారామాంజనేయులు, అసోసియేషన్ ముఖ్య సలహాదారు బోగాది శ్యామ్ ప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు చల్ల త్రినాధ్‌రెడ్డి, అధ్యక్షులు తాతిపూడి వెంకట సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోనేరు బాలాజీ ప్రసాద్, కోశాధికారి ఇఎన్‌వి రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేశారు.

వడ్డీతో సహా డిఎ బకాయిలు చెల్లించాలి

సిఎస్‌కు ఎపి సెక్రటేరియట్ సిపిఎస్ అసోసియేషన్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిఎ బకాయిలు వడ్డీతో సహా చెల్లించాలని, పెండింగ్ డిఎలు, పిఆర్‌సి బకాయిలు, పెన్షన్ ఫండ్‌కు సకాలంలో కంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన ప్రభుత్వ వాటా 14 శాతం వెంటనే చెల్లించాలని ఎపి సెక్రటేరియట్ సిపిఎస్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి శనివారం అసోసియేషన్ నాయకులు లేఖ రాశారు. సిపిఎస్ ఉద్యోగుల జీతాల్లో 10 శాతం కట్ చేస్తున్న ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల ఖాతాలకు మార్చి 2022 నుంచి చెల్లించడం లేదని పేర్కొన్నారు. దీంతో, పెన్షన్ ఫండ్ గ్రోత్ దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల పే స్లిప్పుల్లో మాత్రం సిపిఎస్ వాటాగా జిపిఎఫ్ పేరుతో కోత పడుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఆర్థికశాఖ ఇచ్చిన జిఒఎంఎస్ నెంబరు 21ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసి కొత్త జీఓ ఇచ్చిందని లేఖలో ప్రస్తావించారు.

'ఆ' ప్రశ్నలు ఎలా వచ్చాయి?

- ఇంటింటి సర్వేపై ఉన్నతాధికారుల ఆరా

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అనేక ప్రాంతాల్లో మహిళా పోలీసులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివాదాస్పదమైన నేపథ్యంలో దానికి కారణమైన ప్రశ్నలపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఈ ప్రశ్నలను ఎవరు రూపొందించారు? ఏ స్థాయిలో సర్వేలో చోటుచేసుకున్నాయన్న అంశాలను సేకరిస్తున్నారు. ఉన్నతస్థాయి అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం అధికారులు ఆమోదించిన సర్వేలో 11 వ కాలమ్ లేదు. ఆ కాలమ్‌లోనే వివాహేతర సంబంధాలు, బహుళ వివాహాలకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. రాష్ట్రమంతా ఈ కాలమ్ లేదని, కొన్ని ప్రాంతాల్లోనే కనిపిస్తోందని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ కాలమ్‌ను, అందులోని ప్రశ్నలను ఎవరు తయారు చేశారు? కొన్ని ప్రాంతాల్లోనే ఆ కాలమ్ ఎందుకు సర్వేలో చేరింది అన్న అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.


ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న విద్యాకమిటీ చైర్మన్ రాఘవేంద్ర

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యా కమిటీ చైర్మన్ గుంత రాఘవేంద్ర విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్ గుంతా రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించాలనే ఉద్దేశంతో బైజుస్తో విద్యా అభ్యసించడం శుభ పరిణామం అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ముఖ్యమంత్రి చేసి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్‌టియు క్యాలెండర్ , డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్

ఎస్‌టియు డైరీ, కాలమాని ఆవిష్కరణ

ప్రజాశక్తి- కర్నూల్ కలెక్టరేట్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్‌లో ఎస్‌టియు డైరీ, క్యాలెండరు, స్టిక్కర్లను జిల్లా పరిషత్ చైర్మన్ వై పాపి రెడ్డి , జిల్లా పరిషత్ సిఇఒ జి.నాసర రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.గోకారి, టికె. జనార్ధన్లు , రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదాసిర అహ్మద్, సీనియర్ నాయకులు గోవిందు, నాగరాజు, శేఖర్, వెంకటరాముడు, శివనాగిరెడ్డి, రహీం, పవిత్రం, మురళి, గుప్తా, భాస్కర్, హనుమంతరెడ్డి, ఇస్మాయిల్, రాముడు, సురేష్, సుదీర్, హనుమంతు, నారాయణ,ప్రసాదు, వేణుగోపాల్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇది అరాచక ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి-తుగ్గలి : రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైసిపి ప్రభుత్వం అరాచక ప్రభుత్వంగా మారిందని టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని ముక్కెళ్ళగ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. త్వరలోనే అరాచక పాలనకు స్వస్తి పలుకాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అరాచక పాలన కొనసాగుతుందన్నారు. గ్రామాలలో పేదలను పట్టించుకునే పాపాన పోలేదన్నారు. ఉన్న బియ్యం కార్డులను కూడా తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గౌరవ సలహాదారు రామచంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులే కార్పొరేషన్ కు వెన్నెముక : మేయర్

నగర పాలక సంస్థ అధ్వర్యంలో కార్మికులకు మిఠాయిలు, కార్పొరేటర్లకు, ఉన్నతాధికారులకు చిరు కానుకల పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్




పారిశుధ్య కార్మికులే మున్సిపల్ కార్పొరేషన్ కు వెన్నెముక అని నగర మేయర్ బివై. రామయ్య అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని నగర పాలక సంస్థ అధ్వర్యంలో నగర వ్యాప్తంగా పని చేస్తున్న 1173 మంది పారిశుధ్య కార్మికులకు శనివారం మిఠాయి బాక్సులను పంపిణీ చేశారు. ఆయా వార్డుల్లో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ల నేతత్వంలో స్థానిక కార్పొరేటర్లు కార్మికులకు మిఠాయి బాక్సులు అందజేశారు. అందులో భాగంగా మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డులో పని చేస్తున్న 38 మంది కార్మికులకు మేయర్ బివై.రామయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో మిఠాయి బాక్సులను పంపిణీ చేశారు. నగరంలో నగర పాలక సంస్థ ఉన్నతాధికారులకు, కార్పొరేటర్లకు సిబ్బంది ద్వారా చిరు కానుకలను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది, కార్మికులను కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని, అందుకే విజయాలు వచ్చిన, పండుగలు వచ్చినా వారితో కలిసే జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో కూడా వారి భాగస్వామ్యంతోనే మరింతగా నగరాభివృద్ధికి అడుగులు పడేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం.మహేశ్వర్ రెడ్డి, నాయకులు కుమార్ రెడ్డి, శివరాం, మాదాసు, నాగరాజు, డిష్ అనిల్, లక్ష్మీపతి, శ్రీను, కర్నాటి పుల్లారెడ్డి, శానిటేషన్ సెక్రటరీలు , పాల్గొన్నారు.

సిఎం ఆశయాలకు అనుగుణంగా కృషి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వార్డు పరిధిలోని సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని ఒకటవ వార్డు కార్పొరేటర్ పి.షాషావలి అన్నారు. శనివారం ఒకటోవార్డులో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు , అవినీతి రహిత అభివద్ధికర సుపరిపాలనను అందిస్తోందన్నారు. అందుకోసం సమన్వయంతో పని చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు నాయకులు షేక్షావలి, 1,2,3 సచివాలయాల 36 మంది వాలంటీర్లతో 9 మంది పార్టీ కన్వీనర్ల ఆత్మీయ పరిచయ చేశారు.

పేద విద్యార్థుల చెంతకు డిజిటల్ విద్య

పేద విద్యార్థుల చెంతకు డిజిటల్ సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని షాషావలి అన్నారు. శనివారం వార్డులోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ద్వారా ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విలువలతో కూడిన ఉన్నతమైన సాంకేతిక విద్యను అందించుటకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, పిఇటి మాస్టర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. శానిటేషన్ 1వ డివిజన్ ఎస్ఐ చెన్నయ్య ,సచివాలయ సెక్రటరీస్ చిన్న గిడ్డయ్య, గురు, మేస్త్రీ అశోక్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్పొరేటర్ షాషావలి

ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలి : ఎంపిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని కర్నూలు ఎంపిపి వెంకటేశ్వరమ్మ వాసు, అన్నారు. శనివారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పల్లెటూరులే దేశానికి పట్టుగొమ్మలని గాంధీ చెప్పిన మాటలను విశ్వసించి అమలు చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గతంలో కరోనా సమయంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితుల్లో విద్యార్థులకు ఇంటి వద్దనే చదువులు చెప్పించాలన్న సంకల్పంతో విద్యార్థులకు ట్యాబ్‌లు అందించాలని సంకల్పించారన్నారు. ప్రపంచానికి చందమామ మామ అయితే జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యార్థులకు మేనమామగా నిలిచారన్నారు. అంతకుముందు కళాశాల సిబ్బంది ఎంపిపి దంపతులను, సర్పంచును శాలువ, పూలమాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి డి వాసు, సర్పంచి విద్యాసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్తాజున్నీసాబేగం , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూఇయర్ ఆనందాలు నింపాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నూతన సంవత్సరం 2023 ప్రజల జీవితాల్లో ఆనందాల కొలువుల నింపాలని వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఎన్‌సిబిఐ స్టేట్ జాయింట్ డైరెక్టర్ సఫియా ఖాతున్ అన్నారు. శనివారం రాత్రి కర్నూలులో ఆమె రోజా వీధిలోని తన నివాసంలో స్థానిక మహిళలు వాలంటీర్లతో కలిసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఇచ్చారు. అనంతరం ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సఫియాఖాతూన్


ఎపిటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న డిఇఒ వెంకటరంగారెడ్డి , ఎపిటిఎఫ్ నాయకులు

ఎపిటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎపిటిఎఫ్ 2023 డైరీ , స్టిక్కర్ క్యాలెండర్లను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.రంగన్న, ప్రధాన కార్యదర్శి బి నాగరాజు, సబ్ కమిటీ సభ్యులు తిక్కసామి, వెంకటేశులు, రహంతుల్లా బేగ్, జిల్లా గౌరవ అధ్యక్షులు రాజమౌళి, ప్రసాదరావు, ఇతర నాయకులు, సుదర్శన్, పాండురంగయ్య, సుధాకర్, శివకుమార్, ఉపాధ్యాయుడు సుధాకర్, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శులు, సుల్తాన్ హుస్సేన్, వి.నరసింహులు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్



ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాలకు చెందిన విద్యార్థిని చంద్రప్పగారి దేవి జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పథకం సాధించి ప్రతిభ కనబరిచింది. జనవరి 6న కర్నూలు పట్టణంలో జరుగుబోయే రాష్ట్ర స్థాయిపోటీలుకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కళావతి అభినందించారు. విద్యార్థిని మరిన్ని విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినిని అభినందించారు.



మౌలానా మహమ్మద్ యూసుఫ్ సాబ్ రహమతుల్లా అలై - మస్జీద్ కమిటి ఏర్పాటు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు మండలం గ్రామంలో సర్వే నెంబర్ 524 కు సంభందించి మస్జీద్ మేనేజింగ్ కమిటీని నియమిస్తూ "స్టేట్ వక్ఫ్‌బోర్డ్- విజయవాడ ఉత్తర్వులు జారీచేశారు. వాటిని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీద శనివారం కమిటీ వారు అందుకున్నారు.

మస్జీద్ మేనేజింగ్ కమిటీ: ప్రెసిడెంట్‌గా షేక్ ఖాసీంమియ్య, వైస్ ప్రెసిడెంట్ దూదేకుల మహబూబ్‌బాష, సెక్రటరీ ముల్ల హుస్సేన్ సాహెబ్, జాయింట్ సెక్రటరీ మౌలానా జుబేర్ అహమ్మద్ ఖాన్, ట్రెజరర్‌గా షైక్ ఖాజామియ్య, సభ్యులు ఖతీబ్ అష్రాఫ్ అలి, మహమ్మద్ ఇషాహక్, షేక్ అబ్దుల్లా, ఖలీమ్ భాష, నూర్ అహమ్మద్, ఎండి.రఫీక్ భాష ఎన్నికయ్యారు. మస్జీద్ మేనేజింగ్ కమిటీ వారు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మస్జీద్ కమిటీ వారితో పాటు వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ సందేపోగు, గోపీనాథ్, సిరాజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఆదివారం 1 జనవరి 2023 5
నంద్యాల





బుగ్గన శేషారెడ్డి మెమోరియల్ ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, చిత్రంలో నాయకులు

'నూతన' ఆశలతో...

- కొత్త సంవత్సరంలోకి అడుగులు...
- లక్ష్యాలతో ముందుకెళ్తేనే ప్రయోజనం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

2022 సంవత్సరంలో మనసు పిండేసే చేదు అనుభవాలు.. హృదయంలో దాచుకునే మధుర జ్ఞాపకాలు.. మరిచిపోలేని తీపి గుర్తులు నెమరు వేసుకుంటుండగా చిన్నముల్లు, పెద్ద ముల్లు 12 వద్దకు చేరాయి. ఒక సంవత్సరం కాలగర్భంలో కలిసిపోయింది. నూతన సంవత్సరం ప్రారంభమైంది.. ఒక్కసారిగా హ్యాపీ న్యూ ఇయర్ అనే అరుపులు అంబరాన్ని అంటాయి. అందరి చేతులు కలిశాయి. శుభాకాంక్షలు చెప్పుకున్నారు. తారా జువ్వలు ఆకాశంలో తళకులీనాయి. కేక్ కటింగులు, చిన్నా పెద్దల చిందులతో, ఉరకలెత్తే ఉత్సాహంతో, యువత కేరింతలతో, క్రైస్తవులు ప్రార్థనలతో 2023కి స్వాగతం పలికారు. కొంగొత్త ఆశలతో మొదలవనున్న కొత్త ఏడాదిలో లక్ష్యాలతో ముందుకెళ్తేనే ఫలితం సాధ్యమవుతుంది.....

నూతన సంవత్సర కొత్త ఉత్సాహంతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. కోటి ఆశలతో ప్రజలు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. శనివారం రాత్రి 7 గంటల నుంచే



న్యూ ఇయర్ సందడి మొదలైంది. నగరంలోని చర్చిలు దీప కాంతులు నడుమ మెరిసిపోయాయి. దైవ సన్నిధిలో క్రైస్తవులు న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అయితే కరోనా నేపథ్యంలో గతేడాది సందడి తక్కువగా ఉన్నా ఈ ఏడాది సందడి కనిపించింది. వైన్ షాపుల ఎక్కువ సంఖ్యలోనే కొనుగోలుదారులు దర్శనమిచ్చారు. ఒక్కసారి గడిచిన ఏడాదిని సమీక్షించుకున్న తర్వాత ఈ ఏడాదిలో ఆశిస్తున్న మార్పు గురించి స్పష్టత సాధించాలి. ఆలోచనలను నిర్దిష్టమైన లక్ష్యాలుగా మార్చుకోవాలి. ఒకచోట రాసుకోవాలి. ఒక్కటే పెద్ద లక్ష్యం పెట్టుకోవడం కన్నా కొన్ని వేర్వేరు లక్ష్యాలను పెట్టకోవడం ప్రయోజనకరం.

నోరూరించిన కేకులు..

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు సిద్ధం అయ్యాయి. నగరంలోని పలు కూడళ్లలో ప్రత్యేక దుకాణాలను తెరిచేందుకు వ్యాపారులు వేలాది కేకులను తయారు చేశారు. కొందరు ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్‌లు, కేక్ కొంటే కూల్‌డ్రింక్ బాటిల్ ఉచితం, ఐస్‌క్రీం ఉచితం అంటూ ఆఫర్లు పెట్టారు. నాణ్యతను బట్టి కిలో కేకును రూ.200 నుంచి విక్రయిస్తున్నారు.

నూతన లక్ష్యాలు ఉండాలిలా...

ఆర్థిక లక్ష్యాలు : నెలవారీ ఆదాయం పెంచుకోవడం, పొదుపు చేయడం, ఒక కొత్త ఆస్తిని ఏర్పాటు చేసుకోవడం అందరికీ మంచిది.

నైపుణ్య లక్ష్యాలు : ఉద్యోగులు తమ ఉద్యోగాల్లో కొత్త నైపుణ్యాలు సాధించడం, విద్యార్థులు కొత్త కోర్సులు చేయడం.

మానసిక లక్ష్యాలు : ఒక చెడు అలవాటును మార్చుకోవడం (స్మోకింగ్, మద్యం, గుట్కా, మత్తు మందులు, పేకాట వంటివి), ఒక మంచి అలవాటు చేసుకోవడం (వాకింగ్, పుస్తక పఠనం వంటివి).

వృత్తి లక్ష్యాలు : ఇంక్రిమెంట్లు సాధించడం, ప్రమోషన్లు సాధించడం ఇలా వేర్వేలు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల జీవన శైలి మారుతుంది. వ్యక్తిగతంగా మారితే సమాజం మారుతుంది. కాబట్టి మనం పలు లక్ష్యాలు ఈ కొత్త సంవత్సరంలో పెట్టుకుందాం. దానికి తగ్గ ప్రయత్నం చేసి ఫలితాలను సాదిద్దాం...

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - డోన్

క్రీడలలో రాణించే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. డోన్ పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్‌లో రెండు కోట్లతో నిర్మించిన బుగ్గన శేషారెడ్డి మెమోరియల్ ఇండోర్ స్టేడియాన్ని మంత్రి బుగ్గన శనివారం ప్రారంభించారు. స్వయంగా షటిల్ బ్యాట్ చేత పట్టుకుని కొద్దిసేపు క్రీడాకారులను మురిపించారు. అనంతరం మంత్రి బుగ్గన మాట్లాడుతూ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలోనూ రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభగల క్రీడాకారులు గుర్తింపు తెచ్చుకొని ఉన్నతంగా నిలవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంబాగుంటుందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి. రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, టీఇ దినేష్ గౌడ్, సాదిక్ అహ్మద్, ఆర్ట్ రమణ, కమలాపురం సర్పంచి రేగటి అర్జున్ రెడ్డి, న్యాయవాది విశ్వనాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మాజీ కమిటీ సభ్యులు సట్టి రాజశేఖర్, వైసిపి నాయకులు మల్యాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైర్లూటీ పిహెచ్‌సి తనిఖీ

ప్రజాశక్తి - ఆత్మకూరు

మండలంలోని బైర్లూటీ పిహెచ్‌సిని వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కృష్ణ బాబు శనివారం పరిశీలించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటీ పరిధిలోని కరివేన వైఎస్ఆర్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వైద్య శాఖ సిబ్బందిరి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బైర్లూటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ప్రసవ గది, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించారు. ప్రత్యేకంగా చెంచుల కోసం వినియోగిస్తున్న ఫీడర్ అంబులెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రభావతమ్మ, టిబి నియంత్రణ అధికారి కాంతారావు నాయక్, పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ గోపాల్, డాక్టర్ పవన్ కుమార్, సిహెచ్ఓ మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మీ, సూపర్ వైజర్ రవనమ్మ, సీనియర్ టిబి ట్రీట్‌మెంట్ సూపర్ వైజర్ మస్తానయ్య పాల్గొన్నారు.



వైద్య శాఖ సిబ్బందితో మాట్లాడుతున్న వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబు

పింఛన్ల కోత ?

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

'కులం చూడం.. మతం చూడం.. ప్రాంతాలను చూడం.. అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..' అని ప్రగల్భాలు పలికిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు సన్నాహాలు చేపడుతోంది. పింఛన్ల లబ్ధిదారుల ఏరవేత ప్రక్రియను మొదలు పెట్టింది. ఉన్నఫలంగా నోటీసులు అందించి పింఛన్లను ఆపేయడంతో లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. నిబంధనల పేరుతో పింఛన్ల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. పింఛనుదారులకు నోటీసులు అందజేసి ఉన్నఫలంగా పింఛన్లను ఆపేసింది. పింఛన్లను ఎందుకు ఆపుతున్నారో నోటీసులో పేర్కొంది. అందులో ఎక్కువ సంఖ్యలో 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తు న్నందుకు పింఛను ఆపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఒక మీటరు ఉన్న వారికి కూడా మూడు, నాలుగు మీటర్లు ఉన్నట్లు ఆ నోటీసుల్లో చూపారు. లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇంట్లో కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరికి ఆదాయ పన్ను ఉన్న కారణంగా పింఛను ఆపినట్లు రెండో ప్రధాన కారణంగా అధిక సంఖ్యలో నోటీసుల్లో కనబరిచారు.

బదిలీలకు బ్రేక్ : ఉపాధ్యాయుల బదిలీలకు తాత్కా లికంగా నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతానికి చేపట్టిన ప్రక్రియను యధా స్థితిలో ఉంచాలని ఆదేశించింది. సీనియారిటీ జాబితా, ఖాళీల ప్రకటన కూడా విద్యాశాఖ ప్రకటించకుండా బ్రేక్ వేసింది. ఉపాధ్యాయుల బదిలీలపై గత కొంతకాలంగా రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బదిలీలకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల్లో అనేక అంశాలు అసంబద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బదిలీలకు దరఖాస్తు చేసుకునేందుకు 0 సంవత్సరం నుండి తీసుకోవడంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. బదిలీలపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో సోమవారం హైకోర్టు ఈ కేసును విచారించి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 4వ తేదీలోగా తమ పూర్తిస్థాయి సమాచారాన్ని అందజేయాలని వాయిదా వేసింది.

అవీ..ఇవీ..అన్నీ..

సిఐటియు నంద్యాల జిల్లా ద్వితీయ మహాసభను నంద్యాలలో నిర్వహించారు. తొలి రోజు సిఐటియు కార్యాలయం నుంచి టెక్కె మార్కెట్ యార్డ్ వరకూ భారీ ప్రదర్శన చేపట్టి బహిరంగ సభ నిర్వహించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 26న శ్రీశైలంలో పర్యటించారు. ప్రసాద్ స్కీం కింద రూ.43.08 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. శ్రీశైల మహా క్షేత్రంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి చెంచు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.



నలుగురిపై పిడి యాక్టు నమోదు

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

శాంతి భద్రతలకు విఘాతం కలిగించి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే నలుగురిపై పిడియాక్టు కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మేరకు వాటి వివరాలను వివరాలను వెల్లడిం చారు. రౌడీయిజం, గుండా, రాబరీ, డెకాయిటీ (దోపిడి), ల్యాండ్‌గ్రాబర్‌గా, బూట్‌లెగ్గర్ గా, దాడులు,హత్యలు, హత్యాయత్నాలు, బెదిరింపుచర్యలు, దౌర్జన్యాలు చేస్తూ అలవాటు పడి నేరస్థులుగా మారి క్రిమినల్ నేరాలు చేస్తున్న మొత్తం నలుగురిపై పిడి యాక్టులు నమోదు చేసి కడప సెంట్రల ్జైలుకు తరలించారు. నంద్యాల సాయిబాబానగర్‌కు చెందిన కల్లూరి వెంకటసాయి, అలియాస్ సాయి కుమార్, అలియాస్ సాయి, అలియాజ్ కవ్వా, కవ్వగాడుగా పిలువబడే ఇతను ప్రస్తుతం నివాసం సాయిబాబా నగర్ నివాసం ఉంటున్నాడు. ఇతనిపై వివిధ పోలీస్‌స్టేషన్లలో మొత్తం 13 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నంద్యాల పట్టణం బొమ్మల సత్రంకు చెందిన షేక్ మాలిక్ బాష అలియాస్ చిన్న బాష అలియాస్ చిన్న హుస్సేన్ గా ఇతను క్రిమినల్ నేరాలకు ,అలవాటు పడి రౌడీగా మారి అమాయక ప్రజలను వేదిస్తున్నాడు. ఇతని పై ఎనిమిది క్రిమినల్ కేసులు ఉన్నాయి. దైవందిన్నే మౌలి కిశోర్ నంద్యాల బొంతల వీధికి చెందిన ఇతరు హత్యలు, హత్యా ప్రయత్నాలు, అల్లర్లు, దోపిడీలు, , భౌతిక దాడులు, గూండాకా ర్యకలాపాలలో నిరాటంకంగా మునిగి పోయి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఇతని పై మొత్తం ఐదు కేసులు ఉన్నాయి. ఉయ్యాలవాడ మండల కేంద్రానికి చెందిన దూదేకుల సుబాన్ గూండా కార్యకలాపాలు చేస్తూ అనేక హత్య యత్నాలకు,శారీరక నేరాలకు, మహిళల పై దాడులు , భౌతిక దాడులకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండే వాడు. ఇతని పై ఐదు కేసులు ఉన్నాయి. నంద్యాల జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపగా నలుగురిపై పిడియాక్టుకు ఉత్తర్వులుజారీ చేశారు.

నలుగురిరిని శనివారం నంద్యాల పోలీసులు అదుపులోకి తీసుకుని కడప సెంట్రల్ జైలుకు తరలించామ న్నారు. ప్రజాశాంతికి భంగం కలుగజేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి రఘు వీర్ రెడ్డి హెచ్చరించారు. 2022 ఆగస్టులో కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో కడప సెంట్రల్ జైలుకు తరలించామన్నారు.

జెవివి క్యాలెండ్, డైరి ఆవిష్కరణ

ప్రజాశక్తి-డోన్

జనవిజ్ఞాన వేదిక 2023 డైరీ, క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. జెవివి డోన్ డివిజన్ అధ్యక్షుడు బి.సర్వజ్ఞమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డోన్ ఎంఇఒ ప్రభాకర్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ హుస్సేన్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి జనవిజ్ఞాన వేదిక డైరీ, కాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్రీయ ప్రచారంలో భాగంగా పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ మాజీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహులు మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారద్రోలడానికి కృషి చేస్తున్నదని అన్నారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఎంవి.సుబ్బారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, లతీఫ్, రామమూర్తి, సుబ్బారాయుడు, రఘు నాయక్, లక్ష్మీ నాయక్, సిఐటియునాయకులు శ్రీకాంత్, నాగరాజు, ఐద్వా నాయకురాలు షమీం, డివైఎఫ్ఐనాయకులు హరి, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



జెవివి క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఇఒ,

ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - వెలుగోడు

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని నంద్యాల ఎమ్మెల్సీ ఇషాక్ బాషా శనివారం సందర్శించారు. ఎంపీడీవో అమానుల్లా, ఎంపీపీ లాలం రమేష్‌తో సమావేశమై సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. వాలంటీర్ల పని తీరు, సమస్యలతో వస్తున్న ప్రజలతో సచివాలయాల సిబ్బంది పనివేళల్లో మార్పులు తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ ఉమర్, వైస్ ఎంపీపీ-1 నసీరుద్దీన్ పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి : టిడిపి

ప్రజాశక్తి - శిరివెళ్ల

త్వరలో జరగనున్న లోకేష్ పాదయాత్రను ప్రతి ఒక్కరూ కలసి విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ మాజీ ఎంపీపీ కె శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ యమా గుర్రప్ప తెలిపారు. శనివారం మండల కేంద్రంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 27న యువ నాయకులు నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను అందరం కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వైసిపి గుండాలు పాదయాత్రను అడ్డుకుంటామనడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర రామ, పిపి లింగామయ్య, నంద్యాల సిద్దిక్, బీఎండీ రఫీ, గోపాల్ రెడ్డి, శివరామి రెడ్డి, పుల్లారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు. **నందికొట్కూరు :** ఈనెల 27వ తేదీన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకట స్వామి పేర్కొన్నారు. లోకేష్ బాబుతో అడుగులు అడుగు వేస్తూ చెయ్యి చెయ్యి కలుపుతూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని పేర్కొన్నారు. ఈమేరకు వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ టిడిపి మండల అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, ఐటీడీపీ అధ్యక్షులు మూర్తుజావలి, లీగల్ సెల్ నాయకులు జాకీర్ హుస్సేన్, బీసీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, నాయకులు జయకర్ ఎస్సీ సెల్ పట్టణ నిమ్మకాయల రాజు కార్యదర్శి రాజన్న, అధ్యక్షులు వార్డు ఇన్చార్జిలు మసాలా కాజా, సత్తార్మియా వెంకటేష్ గిరి, ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ స్వామి జూపల్లి, మాజీ సర్పంచ్ ఖలీల్ బేగ్, అనిల్, తెలుగు యువత నాయకులు కుమార్, బ్రంహం, ముత్తు, నిమ్మకాయల మోహన్ తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి

థెరీసమ్మది ప్రత్యేక స్థానం

- ఎపి పురపాలక సంఘం శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - ఆత్మకూరు

రాయలసీమలో 1969వ సంవత్సరంలో బిఇడి కళాశాలను స్థాపించి నిరుపేద కుటుంబాలకు చెందిన ఎందరికో ఉద్యోగావకాశాలు కల్పించి థెరిస్సామ్మ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక స్థానం దక్కించుకున్నారని ఎపి పురపాలక సంఘం శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాలలో థెరిస్సామ్మ సంస్కరణ సభ నిర్వహించారు. థెరిసా జూనియర్ కళాశాల నిర్వాహకులు వెంకటేశ్వర్లు, వసుంధర దంపతులు ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు మంత్రి హాజరయ్యారు. ముందుగా ఆత్మకూరు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీద్‌లు మంత్రిని పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. అనంతరం థెరిస్సామ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్, కోఆప్షన్ సభ్యులు మాట్లాడారు. ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం పురపాలక సంఘం అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, ఇఇ వీరేష్, వైసిపి సీనియర్ నాయకులు శాలు పైల్వాన్, జక్క మురళీ పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న చైర్మన్ డాక్టర్ ఆసియా తదితరులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : మంత్రి బుగ్గన

ప్రజాశక్తి-డోన్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ వి.మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి బుగ్గన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మోడల్ నియోజకవర్గంగా డోన్‌ను తీసుకొని నిధులు అందించడంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందుతాయని ఎవరు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. అనంతరం మహిళలతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైయస్సార్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల బుక్ లెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ ఆర్ రఫీ, కౌన్సిలర్లు టీఇ దినేష్ గౌడ్,సాదిక్ అహ్మద్,దారా హరినాథ్ రెడ్డి, ఆర్ట్ రమణ, మిట్ట ఉమామహేశ్వరి,చలం వెంకటేశ్వరమ్మ,మేకల విమల, బోయ సుమలత, వైకాపా నాయకులు మల్యాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బుక్ లెట్ అందిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

సమస్యలు పునరావృతం కాకూడదు : ఎమ్మెల్యే

వెలుగోడు : పట్టణంలోని సిపి నగర్ కాలనీలో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను పరిష్కారం కావాలే కాని అదే సమస్య పునరావృతం కాకూడదని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హెచ్చరించారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వీధిలైట్లు, కల్వర్టులు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, మంచినీటి కుళాయిలు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు. సిపి నగర్ కాలనీకి చెందిన అంచె లక్ష్మీదేవి అనే నిరుపేద మహిళ భర్తకు మూడు రోజుల క్రితం యాక్సిడెంట్ కాగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సేవ ఆమె కుటుంబానికి రూ. 5 వేల నగదును సహాయంగా అందజేశారు. రేగడగూడూరు రైతులు ఆల్ఫా వెంకటేశ్వర్లు పుల్లయ్య ప్రమోద్ వరి గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో రూ. 20 వేల నగదును వారికి ఆర్థిక సహాయంగా ఎమ్మెల్యే అందజేశారు. రేగడగుడూరు గ్రామం నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలకు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే శిల్పా రూ.10 వేల నగదును కబడ్డీ ఆర్గనైజర్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, సింగల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపిపి -1 నసీరుద్దీన్, వైస్ ఎంపిపి -2 శంకర్ నాయక్, రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్, షంషేర్ అలీ, ఎంపిటీసీలు ఫ్రూట్ చాంద్, జేష్, మహమ్మద్ ఖాన్, అడ్వకేట్ లాయర్ ఆసిఫ్ అలి ఖాన్ ఎంపీడీవో అమానుల్లా, డిటి శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏవో సునీత నాయకులు పాల్గొన్నారు.



'గడప గడపకు'లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

2023 నూతన సందర్భాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా, జిల్లా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, ఎమ్మెల్సీలు ఇస్సాక్ బాషా, గంగుల ప్రభాకర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వుండాలని వారు ఆకాంక్షించారు. **మండల ప్రజలకు శుభాకాంక్షలు : మాజీ జడ్పి చైర్మన్ సంజామల :** మండలంలోని ప్రజలకు, అధికారులకు మాజీ జడ్పి చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మంచాల మద్దిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ చౌక దుకాణాలను పిఒ తనిఖీ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

పట్టణంలోని రెండు, ఆరవ వారుల్డను శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రవీంద్రారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ప్రభుత్వ చౌక దుకాణాలలో నిత్యవసర వస్తువులు సజావుగా అందు తున్నాయా లేనిది అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు చౌక దుకాణాలలో ప్రభుత్వము అందించే వస్తువులపై సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈయన వెంట స్థానిక మండల తాసిల్దార్ బి.రాజేంద్ర సింగ్ ఉన్నారు.



చౌక దుకాణాలను తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో. బి.రవీంద్రారెడ్డి

నేడు చల్లా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - అవుకు

కృషి పండిత అవార్డు గ్రహీత, రైతు బాంధవుడు, రాజకీయ దురంధరుడు దివంగత చల్లా రామకృష్ణారెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఆదివారం నిర్వహించనున్నట్లు చల్లా కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ కీర్తిశేషులు రామకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయనకు ప్రియమైన ఫామ్ హౌస్ నందు సమాధి వద్ద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయన మరణం తమకు తీరని లోటు అని, ఆయనను స్మరించుకుంటూ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.




ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి కుసుమలత, సుధాకర్ రెడ్డి, తదితరులు

సామాన్యుల గొంతుక ప్రజాశక్తి

- ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ

ప్రజాశక్తి - కొత్తపల్లి

సామాన్య ప్రజల గొంతుక ప్రజాశక్తి అని ఎంపీపీ కుసుమలత, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శోభలత ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జి హనుమంతు తెలిపారు. శనివారం మండలంలోని దుద్యాల గ్రామంలో ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసేవే పత్రికలన్నారు. ప్రత్యేకంగా పలు ప్రాంతాల ప్రదేశాలను క్యాలెండర్‌లో పొందుపరిచి చూడదగ్గ ప్రదేశాలు చూపించడం బాగా ఉంటుందన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి స్వాములు, వైసిపి నాయకులు రమణారెడ్డి, స్వామి రెడ్డి, రమేష్, జమాల్ బాషా, వైసిపి నాయకులు ఉన్నారు.

ఘనంగా తిమ్మయ్య యాదవ్ సంస్మరణ సభ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

ఎపి గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ చైర్మన్ కెవి కృష్ణయ్య యాదవ్ తండ్రి కీర్తిశేషులు తిమ్మయ్య యాదవ్ సంస్మరణ సభ కరిమద్దెల గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని తిమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటారాముడు, రాధాకృష్ణ, భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు పెద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ తనిఖీలు

ప్రజాశక్తి - పాములపాడు

రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ పాములపాడు మోడల్ స్కూల్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు పాఠశాల నందు 45 నిమిషాలు గడిపారు ఇంటర్మీడియట్ గణిత విద్యార్థుల చేత దగ్గరుండి లెక్కలు ఇచ్చి వారి చేత చేయించారు. విద్యార్థులు లెక్కలు కరెక్ట్ గా చేయడంతో కాంట్రాక్టు అధ్యాపకులు చేస్తున్న బోధనపై సంతృప్తి వ్యక్తపరిచారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు అయినప్పటికీని విద్యార్థులకు బోధన మంచిగా అందిస్తున్నారని వారిని అభినందించారు. విద్యార్థులు ఓ లక్ష్యంతో మంచి చదువులు చదివి మంచి ర్యాంకులు సాధించి విద్యార్థులు అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట నంద్యాల డీఈవో అనురాధ, ఎంఈఓ బాలాజీ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ నాగ రవీంద్రుడు పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ

సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఒపిఎస్‌నే

- ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రజాశక్తి - శిరివెళ్ల

సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా పాత పింఛను పథకం (ఓపీఎస్) తప్ప మరే ఇతర కొత్త పథకాన్ని ప్రవేశపెట్టాలని చూసినా ఉద్యోగులు ఆమోదించరని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో సమావేశం నిర్వహించి వారి సమస్యల గురించి చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా తాము పదవీ విరమణ చేసిన తర్వాత కనీస పింఛను అందదనే నిరాశతో అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి ఇతర రాష్ట్రాల బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పింఛను పోరాట సమితి జాతీయ నాయకులు పాలేల రామాంజనేయులు యాదవ్, ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, ఆర్జేయుపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం, ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, ఏపీసిపిఎస్ ఈఏ కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు శివారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సహదేవరెడ్డి, రాష్ట్ర నాయకులు మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించుకుందాం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజా సమస్యల కోసం గళం విప్పే ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిల విజయం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు పిలుపునిచ్చారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ అధ్యక్షతన రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు పరిచయ సమావేశ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులైన పోతుల నాగరాజును, కత్తి నరసింహ రెడ్డిలను గెలిపించి శాసన మండలికి పంపిద్దామని ఓటర్లకు సూచించారు. సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం గళం విప్పే వారి విజయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వామపక్ష పార్టీలు తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని అన్నారు. బలహీనవర్గాలు, గిరిజన, దళితుల, మైనార్టీ, యువజన విద్యార్థి సమస్యలపై మండలిలో ప్రశ్నించే వారికి మద్దతు ఇవ్వాలన్నారు. సమాజం కోసం పనిచేసే తనలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మోట రాముడు, శ్రీనివాసులు, భాస్కర్, ధనుంజయుడు, ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, ఎఐటియుసి నంద్యాల పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, సీపీఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శులు ప్రతాప్, ఎర్రిస్వామి, ఉపాధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.


పట్టభద్రులు అభ్యర్థి పోతుల నాగరాజుకు స్వాగతం పలుకుతున్న సిపిఐ నాయకులు

పేదలకు సేవలు అందించడమే లైన్స్ క్లబ్ ఉద్దేశం

నాగేశ్వరరావు యాదవ్

ప్రజాశక్తి - ప్యాపిలి

పేదవారికి సహాయం చేయడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని బీసీ సాధికారిక చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు. శనివారం చంద్రపల్లి గ్రామంలో ఉచిత మెడికల్ మెగా క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ డోన్ ఆధ్వర్యంలో డాక్టర్ జార్జ్ పల్లపతి డాక్టర్ పావని సేవలను అందించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ డోన్ జోనల్ చైర్మన్ డాక్టర్ సుంకన్న యాదవ్, ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాసులు యాదవ్, సెక్రెటరీ నీలం భాస్కర్ యాదవ్, ట్రెజరర్ ఎన్ రాజ్ కుమార్, కోఆర్డినేటర్ ఎం గౌతమ్ రెడ్డి, ఎస్టీ హరూన్, ప్రముఖ పారిశ్రామికవేత్త జి. లక్ష్మీనారాయణ యాదవ్, యువ పారిశ్రామికవేత్త రఘుగిరిధర్ యాదవ్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. లయన్స్ క్లబ్‌లో పని చేయాలంటే స్నేహ భావం, సేవాభావం ఉండాలని దాదాపు ప్రతిరోజు కోటి రూపాయల సేవలు పేద ప్రజల కోసం చేసుందని ప్రకృతి వైపరీత్యాలు, పేదలకు ఆహారం, వైద్యం, పేదలకు అవసరమయ్యే సహాయ సహకారాలు నిత్యం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అందిస్తుందన్నారు. రామ్మోహన్ యాదవ్ నాగేంద్ర పోతురాజు, రవికుమార్ పాల్గొన్నారు


లైన్స్ క్లబ్‌ఆధ్వర్యంలో మందులను పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు యాదవ్

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం : యుటిఎఫ్

ప్రజాశక్తి - చాగలమర్రి

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని యుటిఎఫ్ మండల అధ్యక్షులు జాన్సన్ తెలిపారు. శనివారం స్థానిక ఎంఆర్సి భవనంలో ఎంఈఓ అనురాధ చేతుల మీదుగా యుటిఎఫ్ డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి వెన్నయ్య, కార్యద ర్శులు మదన్ గోపాల్ శంకర్, నాగరాజు, సూర్య బాబులు పాల్గొన్నారు.

ప్యాపిలి : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణ లో యుటిఎఫ్ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్‌లను ప్రభుత్వ వైద్యాధి కారి వాణిశ్రీ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు, ఉద్యోగి వద్ద డైరీ ఉంటే మంచిదని అభిప్రాయపడ్డారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు, వైద్యాధికారి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ, మండల గౌరవాధ్యక్షులు లక్ష్మీ నాయక్, అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి, మండల ఆర్థిక కార్యదర్శి తులసి వెంకట మోహన్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్, శ్రీధర్ రాజు, శాంతి కుమార్,వైద్య సిబ్బంది మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.


క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ అనురాధ


ప్యాపిలిలో..


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నాయకులు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

తెలుగుదేశం కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని శ్రీశైలం మాజీ శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పరమటూరు గ్రామంలో మృతి చెందిన బోయ పుల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా సంత జుటూరు గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అయినా ఎలగల తిరుపాల్ యాదవ్, బద్దల చిన్న పాపయ్య, ఎలగల ఎర్రన్న అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. అండగా ఉంటామని వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం నాయకుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి నాయకులను వారి కుటుంబాలను కాపాడుకుంటామన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని అందరికీ తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, బోయ శేఖర్, సాయిబాబా రెడ్డి, జాలెంనందయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా చిన్న మారెన్న

ప్రజాశక్తి - శ్రీశైలం

సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా ఎం చిన్న మారెన్న ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. గత సంవత్సరం డిసెంబర్ 27, 28వ తేదీల్లో నిర్వహించిన సిఐటియు జిల్లా 2వ మహాసభలలో ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శ్రీశైలం మండల కమిటీ సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చివరి గడప వరకు విద్యుత్ కాంతులు

- సర్పంచి కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో చివరి గడప వరకు ఎల్ఈడి విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పిస్తూ వాడ, వాడలా ఎల్ఈడి కాంతులు వేదజల్లే విధంగా తగిన అభివృద్ధి కల్పించినట్లు గ్రామ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు గ్రామంలోని పలు కాలనీలకు కేబుల్ లాగి మరమ్మతులకు గురైన 6 పాత ఎల్ఈడి లైట్లను రిపేర్ చేసి, వాటి స్థానంలో నూతన ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు అమర్చామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పానుగోటి తిరుపతిరెడ్డి, వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


లైట్లను బిగిస్తున్న దృశ్యం

వేడుకల్లో నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నిబంధనలు పాటించాలని ఆటో-మైక్ ద్వారా ఎస్సై రమేష్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్ రెడ్డి హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

మద్దిలేటి స్వామి సన్నిధిలో తెలంగాణ అడిషనల్ డిజిపి


పట్టు వస్త్రాలు సమర్పించుకున్న అడిషనల్ డిజిపి

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీ శ్రీనివాస్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రములు సమర్పించారు. అంతకుముందు ఇఒ పాండురంగారెడ్డి, చైర్మన్ సీతారామ చంద్రుడు, ఆలయ పాలకమండలి సభ్యులు కృష్ణారెడ్డి, మధు, తదితరులు, అర్చకులు ఆలయ మర్యాదలతో అడిషనల్ డిజిపికి స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది మద్దిలేటి స్వామి, జయ కృష్ణ, లక్ష్మీ నాయుడు, మధు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు తనిఖీలు

ప్రజాశక్తి -ప్యాపిలి

మండలంలోని ఎనుగుమర్రి గ్రామము నందు పోలింగ్ బూత్ నెం.47ను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మురళీధర్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారి అనుమన్నను గతములో నమోదైన ఓటర్ల వివరాలను, ప్రస్తుతము నమోదు చేసిన ఓటర్ల వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి, రెవిన్యూ విభాగపు అధికారి, డోన్ తహశీల్దారు, ప్యాపిలితహసీల్దార్ చంద్రశేఖర వర్మ,డిప్యూటీ తహశీ ల్దారు మారుతి, ఎన్నికల సీనియరు సహాయకులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు 2023 నూతన సంవత్సరం వేడుకలు శనివారం నిర్వహి ంచారు. వైద్యాధికారి డాక్టర్ మోహన్,సిహెచ్ఒ రామగురప్ప, ఆధ్వర్యంలో నూతన సంవత్సరం కేక్ కట్ చేశారు. ఒకరని ఒకరు శుభాకాంక్షలు చేప్పుకున్నారు. ఈసందర్భంగా వైద్యాధికారి మోహన్ మాట్లాడారు. గత సంవత్సం కంటే ఈ నూతన సంవత్సరంలో ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసేవిందంగా ప్రణళిక సిద్ధం చేసుకోవలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

షహీమ్ భానుకు సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

ఉర్దూ విద్యార్థులకు పదవ తరగతి మెటీరియల్ తయారు చేసిన ఎపి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అంజద్ బాషా, షమీమ్ బానులను కార్వానే ఉర్దూ సాహితి సంస్థ సన్మానించింది. ఉర్దూ సాహిత్య కమిటీ కార్వానే ఉర్దూ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సమద్ అధ్యక్షతన శనివారం పట్టణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ మాజీ చెర్మన్ డాక్టర్ ఎస్ఎండి నౌమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నౌమన్ చేతులు మీదుగా అంజద్ షరీఫ్ షమీమ్ బానును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నౌమన్ మాట్లాడారు. కార్వనే ఉర్దూ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సమద్,జిల్లా కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు విద్యాపరంగా అన్ని విధాల సేవలు చేయుటకు, ఉర్దూ బాష అభివృద్ధికి అనేక సంవత్సరాలుగా తమ వంతు కృషి ఉదన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ 2023 నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. ఏపి యుటిఏ నాయకులు ఎండీ. ఇబ్రహీం, జమాల్ బాషా, జమీలుద్దీన్ కార్వనే ఉర్దూ నాయకులు నవాజ్ బాషా, ఇక్బాల్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో కప్పింగ్ థెరపీ చికిత్స

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని నంద్యాల రోడ్లో ఉన్న మదీనా మసీదులో జనవరి 1,2 వ తేదీల్లో కప్పింగ్ థెరపీ చికిత్స నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరుకు చెందిన డాక్టర్ హఫీజ్ అబ్బుస్ షబూర్ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డలోని మదీనా మసీదులో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హఫీజ్ అబ్బాస్ షబూర్ మాట్లాడుతూ ఈ చికిత్స 1600 సంవత్సరాల క్రితం నుంచి అందుబాటులో ఉందన్నారు. ఈ చికిత్స పొందేవారు పలహారం, భోజనం చేసి ఉన్నట్లయితే రెండు గంటల తర్వాత చికిత్స పొందవచ్చున్నారు. ఈ చికిత్సను ఆరుసార్లు చేయించుకుంటే వెంట్రుకలు పెరుగుతాయన్నారు. ఆళ్లగడ్డలో తొలిసారి ఈ చికిత్సను నిర్వహిస్తుండగా నంద్యాలలో 50 పర్యాయాలు చికిత్సను అందించామన్నారు. గుండెపోటు సంబంధించి ఏ సమస్య ఉన్న ఈ చికిత్స అద్భుతంగా పని చేస్తుందన్నారు. గుండేపోటు మలబద్ధకము, గ్యాస్ ట్రబుల్, ఒత్తిడి వంటి వాటిని నయం చేసేందుకు ఈ చికిత్స ఒక మంచి విధానం అన్నారు. ఈ చికిత్స ద్వారా గుండెనొప్పి, వెన్నునొప్పి, కీళ్లనొప్పులు, మైగ్రేన్ వంటి వాటిని నయం చేసుకోవచ్చని అన్నారు. ఈ చికిత్సకు రూ.1500 వ్యయం కాగా కేవలం రూ.300 రూపాయలకు అందిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వయసుల వారికి ఈ చికిత్స అందించవచ్చునన్నారు. మహా నగరాలకు పరిమితమైన ఈ చికిత్సను ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ సహకారంతో ఆళ్లగడ్డలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ చికిత్స విధానానికి సంబంధించిన డాక్యుమెంటరీ సోషల్ మీడియాలో అందుబాటులో ఉందన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ చికిత్సను అందరు సద్వినియోగం చేసుకోవాలని హఫీజ్ అబ్బుస్ షబూర్ కోరారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ జనవరి ఒకటి, రెండు తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మదిన మసీదులో నిర్వహిస్తున్న కప్పింగ్ థెరపీ చికిత్సను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాల్ మిల్ గఫూర్ బాష, హజరత్ కమల్ బాష, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ హఫీజ్ అబ్బుస్ షబూర్


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గోల్డ్ మెడల్ విజేతకు ఘనంగా సన్మానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని షిర్డీ సాయి హైస్కూల్ విద్యార్థి రామసుబ్బయ్య రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో జిల్లా స్థాయిలో బంగారు పతకాన్ని సాధించాడు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ కరస్పాండెంట్ సాయి ప్రభాకర్, ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అమిర్ బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో రజతం, జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించిన రామసుబ్బయ్యను మెడల్స్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా అమీర్ బాష మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి పేర్కొ న్నారు. శనివారం మండలంలోని పలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన 92 ట్యాబులను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండం శేషి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. విద్యార్థులే భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందజేసిన ట్యాబులను సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా మంజూరైన పాఠశాల భావన నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గుండం నాగేశ్వర రెడ్డి, హెచ్ఎం మల్లికార్జున నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ట్యాబులను పంపిణీ చేస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని డోన్ విద్యుత్ ప్రసాద్ రెడ్డి, బనగానపల్లె రామసుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో పాతపాడు లైన్ మెన్ నారాయణస్వామి పదవి విరమణ సభ జరిగింది. విద్యుత్ డోన్ డిఇ ప్రసాద్ రెడ్డి, రామసుబ్బారెడ్డి ,ఏఈలు శ్రీనివాసులు, గజ్జప్ప ల ఆధ్వర్యంలో అధికారులు, రైతులు, సిబ్బంది, బంధువులు, కుటుంబ సభ్యులు ,మిత్రులు పదవీ విరమణ చేసిన నారాయణస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఉద్యోగం చేసేటప్పుడు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు.

నారాయణస్వామి ఉద్యోగ చేసే సమయంలో రైతులకు వినియోదారులకు తన వంతు సహాయ సహకారాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. ఉద్యోగ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన ఉద్యోగ బాధ్యతలను నెరవేర్చారని తెలిపారు.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని సర్వీసులో ఉన్నప్పుడు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే వారి మందనలు పొందాలన్నారు.ఎ ఈ కార్యక్రమంలో విద్యుత్తు 1104 యూనియన్ రీజినల్ ప్రెసిడెంట్ భాస్కరరావు, లైన్ మెన్ లు షబ్బీర్, సుదర్శన్ గౌడ్ ,చందు నాయక్ ,రేణుకానాథ్, శ్రీరాములు, శ్రీధర్ బాబు ,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల



మండలంలో పరిధిలోని చింతలాయపల్లిలో ఇటీవల మృతి చెందిన షేక్ మాబుసా కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సాయంను ఎంపిడిఒ సుబ్బరాజు, వైసిపి నాయకులు అంబటి చంద్ర మోహన్ రెడ్డి రూ.10,000 లను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఎంపిడిఒ గ్రామ సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన పంచాయతీ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో జాతీయ రహదారిపై శనివారం నాడు ప్రమాదవశాత్తు కారు డివైడర్‌ను ఢీకొని తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. స్థానికుల వివరాల మేరకు ఏపీ 04 ఏఆర్ 3838 నంబరుగల కారులో ఓ కుటుంబం కడప నుంచి మంత్రాలయంకు ప్రయాణం చేస్తుండగా.. మద్దూరు మెట్ట వద్దకు చేరుకోగానే ప్రమాదవశాత్తు కారు రహదారికి ఒకవైపు ఉండే డివైడర్ ఢీకొంది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని తెలుగు పేట ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని తెలుగుపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు 2023 నూతన సంవత్సర వేడుకలను ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు పేట పాఠశాల హెచ్ఎం ఎన్ ప్రతాప్,కస్బా పాఠశాల హెచ్ఎం సుంకన్న,ఉపాధ్యాయులు జి.ఓబులరెడ్డి,ఏవీఎస్ శర్మ,షరీఫ్, శ్రావణి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండల నూతన ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కోకన్వీనర్ బడితల మారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చాగలమర్రి మండల నూతన కన్వీనర్ నరసింహ, కోకన్వీనర్ గంగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ తాలుకా సమన్వయకర్త ఓబులేసు, శిరువెళ్ల కన్వీనర్ హుసేన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్, సత్యనారాయణ, సంజీవరాయుడు, ఎంఈఎఫ్ నాయకులు తిరుపతయ్య, గణ మద్దిలేటి, అంజయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితుల్లోనూ పంటలు పండించాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

వర్షాభావ పరిస్థితులోనూ పంటలను పండించాలని ఉమ్మడి రాష్ట్ర రైతు సాధికార ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్ రైతులకు సూచించారు. శనివారం మండలంలో పగిడ్యాల గ్రామ సమీపాన పెట్రోల్ బంకు వద్ద ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసిన జొన్న,కంది,శనగ పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళ రైతులతో మాట్లాడారు. పంట మార్పిడి చేయాలని రైతులకు సూచించారు. ప్రతి సంవత్సం ముందస్తు ప్రణళికను సిద్ధం చేసుకొని 30 రకాల విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి రాజేష్,జిల్లా పిడి సేరేంద్రరెడ్డి,డిపిఎం చంద్రశేఖర్,ఎస్డిఒ దాసు రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న విజయ్ కుమార్

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 165/2017

కె సుధాకర్‌రెడ్డి
తండ్రి : గోపాల్‌రెడ్డి
వయస్సు 38 సంవత్సరములు
వ్యవసాయం, జిల్లెల్ల గ్రామం
బనగానపల్లె మండలం ...వాది

Vs

కాట్రెడ్డి సుబ్బరామేశ్వరరెడ్డి
తండ్రి : చిన్న ఈశ్వరరెడ్డి
వయస్సు 62 సంవత్సరములు
వ్యాపారం వలన జీవనము
జిల్లెల్ల గ్రామం, బనగానపల్లె మండలం ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నంబరు దావాలో వాది నీపైన దావా మొత్తము రాగోరుతూ మీపైన దావా దాఖలు చేయగా పై కోర్టులో మీ హాజరు నిమిత్తం తేది : 6-1-2023న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు పై తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు ప్రత్యక్షంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల పై కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 6-1-2023

జి సి తిరుపతయ్య
కె భాజావుశేని
వాదిపరం న్యాయవాదులు
బనగానపల్లె
సెల్ నంబరు : 9441114076